FOR ADS.......
ఆకాంక్ష
CONTACT :
8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :122 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ సోమవారం- 22 -డిసెంబర్ - 2025

## రూ.1000 కోట్ల విలువైన 136.63 ఎకరాల భూమి అప్పగింత



- ఏవియేషన్ ఎడ్యుసిటీ కోసం మాన్సాస్ ట్రస్ట్ భారీ విరాళం
- భోగాపురం ఎయిర్‌పోర్ట్ సమీపంలో ప్రాజెక్ట్ నిర్మాణం
- మంత్రి లోకేశ్ సంకల్పానికి పూసపాటి వంశీయుల మద్దతు
- ప్రాజెక్టుకు అలక్ మహారాజా గజపతి పేరు పెట్టాలని విజ్ఞప్తి

ఢిల్లీ : ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పనిచేసే విజయనగరం పూసపాటి రాజవంశం మరోసారి తన దాతృత్వాన్ని చాటుకుంది. రాష్ట్రంలో ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు కోసం సుమారు రూ.1000 కోట్ల విలువైన భూమిని విరాళంగా ఇచ్చి భావితరాల భవిష్యత్తుకు బాటలు వేసింది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయనున్నారు. మిగతా..2లో

## రూ. 14.61 కోట్ల సైబర్ మోసం... నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు!



- సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన హైదరాబాద్ వైద్యుడు
- సైబర్ క్రిమినల్స్‌కు మ్యూల్ బ్యాంక్ ఖాతాలు సమకూర్చిన నిందితులు
- నిందితుల కస్టడీ కోరుతూ కోర్టులో పోలీసుల పిటిషన్

హైదరాబాద్ : హైదరాబాద్‌లో సంచలనం స ృష్టించిన భారీ సైబర్ మోసం కేసులో కీలక ముందడుగు పడింది. నకిలీ పెట్టుబడుల పేరుతో ఓ వైద్యుడి నుంచి ఏకంగా రూ.14.61 కోట్లు కొల్లగొట్టిన ఘటనలో నలుగురు నిందితులను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అరెస్ట్ చేశారు. రాష్ట్ర చరిత్రలో ఒకే వ్యక్తి ఇంత భారీ మొత్తంలో మోసపోవడం ఇదే మొదటిసారి కావడంతో ఈ కేసు దర్యాప్తును అధికారులు అత్యంత ప్రతిషా‘త్మకంగా తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన బ్రహ్మినాయుడు, పవన్, మణిరామ్, శివక ృష?ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మిగతా..2లో

## ఆర్టీసీలో ప్రయాణం.. ఇకపై టికెట్ లేకుండానే!..

### డిప్యూటీ సీఎం భట్టి కీలక వ్యాఖ్యలు



- ★ మహాలక్ష్మి పథకంతో మహిళా సాధికారత దిశగా రాష్ట్రం ముందడుగు వేస్తోందన్నారు.
- ★ ఆర్టీసీ బలోపేతం, కార్మికుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కీలకమైన చర్యలు చేపట్టిందని

# సీఎం రేవంత్ రెడ్డి 'క్రిస్మస్' వ్యాఖ్యలపై బీజేపీ ఫైర్

- సోనియా వల్లే తెలంగాణలో క్రిస్టన్ చేసుకుంటున్నారన్న రేవంత్ రెడ్డి
- సోనియా గాంధీ చేసిన త్యాగాలే అందుకు కారణమని వెల్లడి
- సూర్యుడు కూడా సోనియా వల్లే ఉదయిస్తాడని చెబుతారేమో అంటూ బీజేపీ సెటైర్
- రేవంత్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన బీజేపీ జాతీయ నేతలు



హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిన్న క్రిస్మస్ వేడుకల్లో చేసిన వ్యాఖ్యలపై రాజకీయ దుమారం రేగింది. ఈ వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. మిగతా..2లో

### ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలపై

## కేసీఆర్ కామెంట్స్

- ★ ఇటీవల తెలంగాణలో ముగిసిన పంచాయతీ ఎన్నికలు
- ★ 3,502 స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థుల విజయం
- ★ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన వారికి ధన్యవాదాలు తెలిపిన కేసీఆర్



హదరాబాద్: తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో 3,502 స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థులు సర్పంచులుగా గెలుపొందడం తెలిసిందే. దీనిపై పార్టీ అధినేత కేసీఆర్ స్పందించారు. నేడు హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ శాసనసభాపక్ష, రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం పాటుపడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుకుం టున్నానని వెల్లడించారు. పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తులపై జరిగి ఉంటే బీఆర్ఎస్ సత్తా తెలిసేదని వ్యాఖ్యానించారు. అధికార గర్వంతో విర్రవీగుతున్నమిగతా..2లో

## ఎంజీనరేగా స్థానంలో 'జీ రామ్ జీ' ఆమోదం తెలిపిన రాష్ట్రపతి

### వీబీ జీ రామ్ జీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం



ఢిల్లీ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్' (వీబీ జీ రామ్ జీ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

### బంగ్లాదేశీయులు అక్రమంగా భారత్ లోకి

## వచ్చేందుకు కాంగ్రెస్

- కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలను వినే నాథుడే లేడన్న ప్రధాని
- రూ. 10,601 కోట్లతో నిర్మించనున్న యూరియా ప్లాంట్‌కు మోదీ శంకుస్థాపన
- ఎరువుల ప్లాంట్లు మూతపడినప్పటికీ కాంగ్రెస్ పట్టించుకోలేదని ధ్వజం




ఢిల్లీ : దేశవ్యతిరేక కార్యకలాపాలతో పాటు అక్రమంగా బంగ్లా దేశీయులు భారత్?లోకి స్థిరపడేందుకు సాయం చేస్తున్నారంటూ కాంగ్రెస్?పై విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలను వినే నాథుడే లేకుండాపోయాడని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే రైతు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అసోంలో రెండో రోజూ పర్యటించిన ప్రధాని మోదీ, డిబ్రూగడ్‌లో రూ. 10 వేల 601 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన మిగతా..2లో

### పవన్ కల్యాణ్ సిఫారసుతో రూ.35 కోట్లు

## కేటాయించడం హర్షణీయం

- ❖ కొండగట్టు అంజన్న క్షేత్రంలో 96 గదుల సత్రం నిర్మాణం
- ❖ పవన్ సిఫారసుతో నిధులు కేటాయించిన టీటీడీ
- ❖ దీని వల్ల భక్తులకు ఎంతో మేలు జరుగుతుందన్న బండి సంజయ్



హైదరాబాద్: తెలంగాణలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం 96 గదుల సత్రం నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) రూ.35.19 కోట్లు కేటాయించడం హర్షణీయమని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సిఫారసుతో ఈ నిధులు మంజూరు కావడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. దీని వల్ల కొండగట్టుకు వచ్చే భక్తులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. కొండగట్టు ఆలయ అభివృద్ధికి గతంలో రూ.100 కోట్లు కేటాయిస్తామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆయన విమర్శించారు. అలాగే ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నయా పైసా నిధులు కేటాయించకపోగా, ఆర్జిత సేవల ఛార్జీలను పెంచి భక్తులపై అదనపు భారం మోపుతోందని ఆరోపించారుమిగతా..2లో

## నారా లోకేశ్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో ఎంపీఎల్-4 పోటీలు...

### ప్రారంభించిన నారా బ్రహ్మణి



- ★ నాలుగో సీజన్ లోకి అడుగుపెట్టిన మంగళగిరి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు
- ★ ప్రారంభోత్సవానికి విచ్చేసిన నారా బ్రహ్మణి
- ★ కాసేపు బ్యాటింగ్ చేసిన లోకేశ్ అర్ధాంగి

# మామిడి చెట్టు కింద గల్లీ లీడర్ బెదిరింపులు...

- బాధితురాలితో ఎమ్మెల్యే పేరుతో ఫోన్‌లో మాట్లాడిన అజ్ఞాత వ్యక్తి ఎవరు...?
- గల్లీ లీడర్ చేసిన ఘనకార్యం ఢిల్లీ దాకా చర్చించే పరిస్థితి...
- 30 ఏళ్ల జీవనోపాధిపై ఖాద్దర్ మారక....
- రాత్రివేళ రహస్య కూల్చివేత...



గోదావరిఖని,డిసెంబర్21(ఆకాంక్ష) : అధికారం చేతిలో ఉంది కదా నన్ను ఎవరు ఏం చేయలేరు. అని ఏది పడితే అది చేస్తా అంటే ప్రజల నుండి వచ్చే వ్యతిరేకతను తట్టుకునే



పరిస్థితి కూడా ఊహించుకోవాలని పలువురు ఓ గల్లీ లీడర్ కు హితువు పలుకుతున్నారు. తనకు ఎటువంటి సంబంధం లేని విషయాల్లోకి వస్తు బాధితులను బెదిరించాల్సిన అవసరం ఆ గల్లీ నాయకుడికి ఏం అవసరం అనే ప్రశ్నలు ఇప్పుడు లేవనెత్తుతున్నాయి. గతంలో విద్యార్థి సంఘం నాయకుడిగా ఉన్న సమయంలో వివాదాస్పద ఘటనలకు కేరాఫ్ నిలిచిన గల్లీ నాయకుడు నేడు ఏకంగా ఎమ్మెల్యేకే



మచ్చ తీసుకువచ్చే విధంగా ప్రవర్తించిన తీరు రామగుండం నియోజకవర్గంలో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆ గల్లీ లీడర్ ది ఆ డివిజన్ కాదు.. బాధితులు ఆ గల్లి లీడర్ కు సంబంధించిన డివిజన్ వారు అంతకన్నా కాదు.. మరి ఈయనకేందో అంత పట్టింపు అని పలువురు చర్చించుకుంటున్నారు. గతంలో తన ఏరియాలో ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో చితకబాది స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించిన సంఘటన సైతం లేకపోలేదు. అలాంటి గల్లీ లీడర్ చేసిన ఘనకార్యం ఢిల్లీ దాకా చర్చించే పరిస్థితి నెలకొందని పలువురు నిపుణులు భావిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే... ఉదయం టౌన్ ప్లానింగ్‌కు సంబంధించిన అధికారులు వచ్చి ముందువైపు 10 ఫీట్లు. వెనుక వైపు 10 ఫీట్లు మాత్రమే





తీసివేసి, మిగిలిన భాగాన్ని అలాగే ఉంచి వెళ్లిపోయారని బాధితురాలు జయసుధ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ..సమస్య ముగిసిందని బాధిత కుటుంబం భావించింది. కానీ కొద్దిసేపటికే అక్కడికి వచ్చిన ఓ సదరు నాయకుడు పరిస్థితిని పూర్తిగా మలుపు తిప్పాడు.చెట్టు కిందకు పిలిపించి, “ఇది కొంచెమే ఉంది కదా మొత్తం తీసేయండి. మీకు ఎమ్మెల్యే ఎలాంటి అన్యాయం చేయరు. న్యాయం చేస్తారు. వెనుక వైపు స్థలం ఇస్తారు. అంటూ మాటలు చెప్పాడని బాధితురాలు వాపోయింది. దీనికి ఆమె స్పష్టంగా స్పందిస్తూ, నాకు ఎలాంటి ప్రత్యామ్నాయ స్థలం అవసరం లేదు. మాది ఎంత వరకు ఉందో అంతే ఇవ్వండి చాలు. నేను ఎమ్మెల్యేకు వ్యతిరేకం కాదు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## పవన్ కల్యాణ్ సిఫారసుతో
# రూ.35 కోట్లు కేటాయించడం హర్షణీయం

. భక్తులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని బండి సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్ పాలకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే కొండగట్టు ఆలయానికి తగిన నిధులు కేటాయించి, అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. టీటీడీ నిధులతో నిర్మించనున్న సత్రం పూర్తయితే కొండగట్టు దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు వసతి సౌకర్యాలు మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

## జగన్ పుట్టిన రోజు సందర్భంగా
# సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు

"వైఎస్ జగన్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మంచి ఆరోగ్యంతో దీర్ఘాయువు పొందాలని కోరుకుంటున్నా" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో జగన్ సుదీర్ఘకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేశ్ కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. విజయసాయి రెడ్డి సోషల్ మీడియా వేదికగా జగన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా.. జగన్ పుట్టినరోజు సందర్భంగా ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహిస్తున్నారు. కేక్ కటింగ్ కార్యక్రమాలు, అన్నదానాలతో తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.

## నారా లోకేశ్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో
## ఎంపీఎల్-4 పోటీలు... ప్రారంభించిన నారా బ్రహ్మణి

అమరావతి : గత మూడు సీజన్లలగా క్రికెట్ ప్రేమికులను అలరించిన మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 నేడు అట్టహాసంగా ప్రారంభమైంది. ఏపీ మంత్రి నారా లోకేశ్ అర్ధాంగి నారా బ్రహ్మణి ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. మంగళగిరిలోని నారా లోకేశ్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో ఈ టోర్నీ నిర్వహిస్తున్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన బ్రహ్మణి... అనంతరం మైదానంలోకి దిగి టోర్నీ ప్రారంభించారు. బ్యాట్ చేతపట్టి షాట్లు కొట్టారు. ఓపెనింగ్ మ్యాచ్ ను కొద్దిసేపు వీక్షించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాజ్యసభ సభ్యుడు సానా సతీశ్ బాబు, టాలీవుడ్ యువ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కూడా హాజరయ్యారు. దీనికి సంబంధించిన వీడియోను బ్రహ్మణి సోషల్ మీడియాలో పంచుకున్నారు.

## రూ.1000 కోట్ల విలువైన
# 136.63 ఎకరాల భూమి అప్పగింత

విశాఖపట్నం జిల్లా భీమిలి మండలం అన్నవరం వద్ద మాన్సాస్ ట్రస్టుకు చెందిన 136.63 ఎకరాల భూమిని ఈ ప్రాజెక్టుకు కేటాయించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ పనులు పూర్తికావస్తున్న నేపథ్యంలో, పౌర విమానయాన రంగంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో మంత్రి నారా లోకేశ్ ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ప్రపంచస్థాయి ఏవియేషన్ యూనివర్సిటీల బ్రాంచులను ఇక్కడ ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. ఈ బృహత్కార్యానికి మాన్సాస్ ట్రస్ట్ తరఫున విజయనగరం ఎమ్మెల్యే, పూసపాటి అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు ముందుకు వచ్చారు. ఈ ప్రాజెక్టుకు తమ వంశీయుడైన అలక్ మహారాజా గజపతి పేరు పెట్టాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వామి అయ్యేందుకు జీఎంఆర్ సంస్థ ముందుకొచ్చింది. పూసపాటి రాజవంశానికి పౌర విమానయానంతో ప్రత్యేక అనుబంధం ఉంది. అప్పట్లోనే వారికి సొంత విమానాలు, విమానాశ్రయాలు ఉండేవని చెబుతారు. అశోక్ గజపతిరాజు కూడా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ సందర్భంగా అదితి గజపతిరాజు మాట్లాడుతూ "ప్రతి ఒక్కరూ చదవాలనే ఆకాంక్షతో మా తాతగారు ఎన్నో విద్యాసంస్థలను స్థాపించారు. రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనతో ఏవియేషన్ ఎడ్యుసిటీకి భూములు ఇస్తున్నాం. మా పూర్వీకుల పేరుతో ఈ ప్రాజెక్టు ఏర్పాటు కావడం ఆనందంగా ఉంది" అని తెలిపారు. ఇటీవల విశాఖలో ఈ ఒప్పందం జరగ్గా, భూముల కేటాయింపునకు దేవదాయశాఖ అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీఎంఆర్, మాన్సాస్ భాగస్వామ్యంతో ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటుకు మార్గం సుగమమైంది.

## ఇటీవల జరిగిన పంచాయతీ
# ఎన్నికలపై కేసీఆర్ కామెంట్స్

కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ అహంకార ధోరణి ప్రదర్శించలేదని కేసీఆర్ స్పష్టం చేశారు. ఏదేమైనా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు మెరుగైన ఫలితాలు వచ్చాయని, ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందని అన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి 'క్రిస్మస్' వ్యాఖ్యలపై బీజేపీ ఫైర్

ఇంతకీ రేవంత్ రెడ్డి ఏమన్నారంటే... ఇవాళ క్రిస్మస్ వేడుకలను తెలంగాణ రాష్ట్రంలో చేసుకుంటున్నామంటే అందుకు సోనియా గాంధీ చేసిన త్యాగాలే కారణమని అన్నారు. తెలంగాణ ఏర్పాటులో సోనియా గాంధీ ముఖ్య పాత్ర పోషించారని, డిసెంబరు నెల తెలంగాణకు ఎంతో ప్రత్యేకమైనదని అన్నారు. సోనియా పుట్టింది ఈ నెలలోనే, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది ఈ నెలలోనే అని వ్యాఖ్యానించారు. దీనిపై తెలంగాణ బీజేపీ స్పందించింది. గాంధీ కుటుంబం వల్లే తెలంగాణలో సూర్యుడు ఉదయిస్తాడేమోనని కూడా చెబుతారేమో అని వ్యంగ్యం ప్రదర్శించింది. పొగడ్తలకు కూడా ఓ హద్దు ఉంటుందని, క్రిస్మస్ వేడుకలను కూడా సోనియాకు ఆపాదించడం సరికాదు అని తెలంగాణ బీజేపీ పేర్కొంది. రాజకీయ ప్రయోజనాల కోసం దేన్నైనా మార్చేస్తారు... ఒకరిని ఆకాశానికెత్తే ప్రక్రియలో అన్ని హద్దులూ దాటేశారు అంటూ విమర్శించింది. అటు, బీజేపీ జాతీయ నేతలు కూడా రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ఆర్పీ సింగ్ స్పందిస్తూ... ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. సోనియా ఏ రోజూ హిందూ విశ్వాసాలపై నమ్మకం చూపలేదని, ఆమె ఇప్పటికీ క్రైస్తవ మతాన్నే అనుసరిస్తున్నారని తెలిపారు. యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు తన నివాసంలో క్రిస్మస్ వేడుకలు జరిపారే కానీ, దీపావళి జరపలేదని ఆరోపించారు. బీజేపీ నేత రాజ్ పురోహిత్ స్పందిస్తూ... ఏసు క్రీస్తు త్యాగాలతో సోనియాను పోల్చడం పిచ్చికి పరాకాష' అని విమర్శించారు. దేశానికి ఆమె కుమారుడ్ని ఇచ్చారా? ఇది ఒక త్యాగమా? ముఖ్యమంత్రి జాగ్రత్తగా మాట్లాడాలి అని హితవు పలికారు.

## రూ. 14.61 కోట్ల సైబర్ మోసం...
# నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు!

ప్రధాన సైబర్ నేరగాళ్లకు వీరంతా మ్యూల్ బ్యాంక్ ఖాతాలు సమకూర్చినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. వైద్యుడి నుంచి కాజేసిన డబ్బును ఈ ఖాతాల ద్వారానే ప్రధాన నిందితులు బదిలీ చేసుకున్నట్లు గుర్తించారు. అరెస్ట్ చేసిన నలుగురు నిందితులను మరింత లోతుగా విచారించేందుకు ఐదు రోజుల కస్టడీకి అనుమతించాలని కోరుతూ పోలీసులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం కోర్టు తన నిర?యాన్ని వెలువరించనుంది. నిందితుల విచారణ ద్వారా ఈ సైబర్ మోసం వెనుక ఉన్న ప్రధాన సూత్రధారుల గుట్టు రట్టు చేయవచ్చని సైబర్ క్రైమ్ పోలీసులు భావిస్తున్నారు.

## రైల్వే టికెట్ ధరల పెంపు- డిసెంబర్ 26 నుంచి అమల్లోకి

టికెట్ ధరల పెంపుపై రైల్వే శాఖ కీలక ప్రకటన- దాదాపు రూ.600 కోట్ల మేర అదనపు ఆదాయం సమకూరుతుందని అంచనా టికెట్ ధరలను పెంచు భారతీయ రైల్వే శాఖ కీలక ప్రకటన చేసింది. పెంచిన కొత్త ధరలు డిసెంబర్ 26 నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొంది. అయితే తాజాగా పెంపుతో రైల్వేశాఖకు రూ.600 కోట్ల మేర అదనపు ఆదాయం సమకూరుతుందని రైల్వే శాఖ అంచనా వేస్తోంది. అయితే పెరిగిన ఖర్చులు అనుగుణంగా, ఎక్కువ మంది ప్రయాణికులకు రైల్వే సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది.

రైల్వే శాఖ చేసిన కొత్త మార్పులు ప్రకారం,

ఆర్డినరీ క్లాస్‌లో 215 కి.మీ. కంటే తక్కువ దూరం ప్రయాణాలకు ఛార్జీలను పెంచలేదు. అలాగే లోకల్, స్వల్ప దూర ప్రయాణాల టికెట్ ధరల్లో కూడా ఎలాంటి మార్పు లేదు. జనరల్ క్లాస్?లో 215 కి.మీల కంటే ఎక్కువ దూరం ప్రయాణిస్తే ప్రతి కిలోమీటరకు 1 పైసా అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. అదే మెయిల్?/ఎక్స్?ప్రెస్?లోని నాన్?-సీ, ఏసీ క్లాస్?లో ప్రయాణిస్తే 2 పైసలు చొప్పున ఛార్జీలు పెంచింది. ఇక నాన్?-ఏసీ క్లాస్?లో 500 కి.మీల ప్రయాణించే వారు, ప్రస్తుతం ఉన్న ఛార్జీలకు అదనంగా మరో రూ.10 చెల్లించాల్సి ఉంటుంది. అయితే, మధ్యతరగతి కుటుంబాలపై భారం పడకుండా ఉండేందుకు సబ్?అర్బన్? ట్రైన్? టికెట్ల ధరలను పెంచడం లేదని రైల్వే ప్రకటించింది. ఫలితంగా హైదరాబాద్?, కోల్?కతా, ముంబయి, దిల్లీలోని లోకల్? ట్రైన్స్?లో ప్రయణించే వారిపై ఈసారి భారం పడలేదు. గత దశాబ్ద కాలంలో రైల్వే నెట్?వర్క్, కార్యకలాపాలు గణనీయంగా విస్తరించాయని రైల్వే శాఖ అధికారి తెలిపారు. అలాగే సిబ్బందిని కూడా పెంచినట్లు తెలిపారు. '2024-2025 మొత్తం కార్యకలాపాల వ్యయం రూ.2,63,000 కోట్లకు పెరిగింది. ఇందులో మానవ వనరుల కోసం రూ.1,15,000 కోట్లు ఖర్చులు అయ్యింది. మరో రూ.60వేలు కోట్లు పెన్షన్? కింది ఖర్చు అయ్యింది. ఈ క్రమంలో ఏటా పెరుగుతున్న ఖర్చులను తట్టుకునే విధంగా కార్గో, ప్యాసింజర్ టికెట్ ధరలపై దృష్టిసారించింది' అని చెప్పారు.

# పార్టీ ఆదేశాలను తప్పక పాటించాల్సిందే - ఆ ఎమ్మెల్యేలకు కౌన్సెలింగ్

మొదటి పేజి తరువాయి

పార్టీ నాయకులు, కార్యకర్తలకు మధ్య అనుసంధాన బాధ్యత సమన్వయకర్తలదేనని స్పష్టంచేశారు. ఎమ్మెల్యేల పనితీరును మదింపు చేయడం మొదలు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులతో కలసి సమీక్ష సమావేశాలు నిర్వహించడం వరకు సమన్వయకర్తలు క్రియాశీలంగా వ్యవహరించాలన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులెవరైనా సమన్వయకర్తల ఫోన్లకు స్పందించకపోతే పార్టీ దృష్టికి తేవాలని వారికి తెలిపారు. ఆ పదవులు ఈ నెలాఖరుకు భర్తీ : జిల్లాల్లో ఇన్‌ఛార్జి మంత్రులు ఎప్పుడు డీఆర్సీ సమావేశం పెట్టినా, ఆ మర్నాడే పార్టీ సమావేశం కూడా నిర్వహించాలని లోకేశ్ స్పష్టం చేశారు. దానిలో ఇన్‌ఛార్జి మంత్రులతో పాటు ప్రాంతీయ సమన్వయకర్తలు పాల్గొనాలన్నారు. మిత్రపక్షాల మంత్రులు ఇన్‌ఛార్జులుగా ఉన్న జిల్లాల్లో స్థానిక ఎంపీతో కలిసి పార్టీ సమావేశం నిర్వహించాలని సూచించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న పార్టీ పదవుల్ని ఈ నెలాఖరుకు భర్తీ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న దేవాలయ కమిటీలు, మార్కెట్ యార్డులు, పీఏసీఎస్‌ల అధ్యక్షుల్లాంటి పోస్టుల్లో నియామకాల్ని వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. ఏపీపీఎస్సీ, బీసీ



కార్పొరేషన్, వక్ఫ్‌బోర్డుల్లో పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు తీసుకోవాలని సమన్వయకర్తలకు లోకేశ్ సూచించారు. పార్టీ, నామినేటెడ్ పదవుల నియామకాల్లో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెగించి పోరాడినవారికే ప్రాధాన్యమివ్వాలని స్పష్టంచేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఇతర పార్టీల నుంచి వచ్చినవారెవరికైనా పదవులివ్వాలని ప్రతిపాదిస్తే నిర్దాక్షిణ్యంగా తిరస్కరించాలని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో అర్జీల స్వీకరణ : గడిచిన రెండున్నర నెలల్లో ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడిందని, ప్రజల నుంచి అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారని లోకేశ్ తెలిపారు. దాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా సమన్వయకర్తలు కృషి చేయాలన్నారు. పింఛన్ల పంపిణీ, స్వచ్ఛాంధ్ర లాంటి ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు చురుగ్గా పాల్గొనేలా చూడాలన్నారు. జిల్లా కార్యాలయాన్నీ ఒకే డిజైన్‌లో : పార్టీ జిల్లా కార్యాలయాల డిజైన్‌ని సమన్వయకర్తలతో సమావేశంలో ఖరారు చేశారు. వాటిలో కొన్ని అంతర్గత మార్పులు చేయాలని ఆర్కిటెక్ట్‌కి సూచించారు. ప్రతి జిల్లా కార్యాలయాన్నీ ఒకే డిజైన్‌లో నిర్మించనున్నారు. జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో పార్టీ కార్యాలయాలకు స్థలాల ఎంపిక ప్రక్రియను ఈ నెలాఖరుకల్లా పూర్తిచేయాలని లోకేశ్ సూచించారు. నెల్లూరు విజయ డెయిరీ ఛైర్మన్ ఎంపిక ప్రక్రియపై చర్చ జరిగింది. ప్రతిపాదనల్లో ఉన్న పేర్లలోంచి ఛైర్మన్‌ను ఎంపికచేసే బాధ్యతను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు అప్పగించారు. పార్టీ కార్యకర్తలకు బీమా సదుపాయంపైనా ఆయన సమీక్షించారు. జనవరి నుంచి ఇప్పటివరకు రూ.38 కోట్లు పరిహారం చెల్లించినట్టు పేర్కొన్నారు. సమావేశంలో ప్రాంతీయ సమన్వయకర్తలు మంతెన సత్యనారాయణరాజు, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్, సుజయ్‌కృష్ణ రంగారావు, దీపక్‌రెడ్డి, కోవెలమూడి రవీంద్ర, వేపాడ చిరంజీవిరావు, మందలపు రవి, పెళ్లకూరు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# బంగ్లాదేశీయులు అక్రమంగా భారత్ లోకి వచ్చేందుకు కాంగ్రెస్

మొదటి పేజి తరువాయి

బ్రౌన్ ఫీల్డ్ యూరియా ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 'ది అస్సాం వ్యాలీ ఫెర్టిలైజర్ కంపెనీ లిమిటెడ్' 2030 నాటికి ఏటా 12.7లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఈ యూరియా ప్లాంట్‌ను నిర్మించనుంది. కాంగ్రెస్ పాలనలో సాంకేతికత పాతదైపోయి ఎరువుల ప్లాంట్‌లు మూతపడినప్పటికీ పట్టించుకోలేదని ప్రధాని దుయ్యబట్టారు. 2014లో దేశంలో యూరియా ఉత్పత్తి 225 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా పది, 11 ఏళ్లు కష్టపడిన తర్వాత అది 306 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందని మోదీ వివరించారు. "అసోం మాదిరిగానే దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ( కాంగ్రెస్ పాలనలో) అనేక యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. అప్పుడు రైతులు పడిన కష్టాలు గుర్తుకు తెచ్చుకోండి. యూరియా కోసం రైతులు బార్లు తీరేవారు. యూరియా దుకాణాల్లో పోలీసులను మోహరించేవారు. రైతులపై లాఠీఛార్జ్ చేసేవారు. కాంగ్రెస్ చెడగొట్టిన ఈ వ్యవస్థలను సరిచేసేందుకు మా ప్రభుత్వం మొత్తం శక్తినంతా ఉపయోగిస్తోంది. ఎంతచేసినా సరే 11 ఏళ్ల తర్వాత కూడా ఇంకా మేము చేయాల్సింది చాలా ఉండిపోయింది. కాంగ్రెస్ పాలనలో యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. మా ప్రభుత్వం గోరఖ్‌పూర్, సింద్రీ, బరౌనీ, రామగుండం వంటి అనేక ప్లాంట్లను తిరిగి ప్రారంభించింది. ఈ చర్యల వల్ల యూరియా రంగంలో స్వయం స్వావలంబన సాధించే దిశగా బలమైన అడుగులు పడుతున్నాయి."

**నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

'ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది'

"కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో మునిగిపోయింది. అసోంలోకి బంగ్లాదేశ్? అక్రమ చొరబాటుదారులు రావడం వారికి కావాలి. ప్రతిపక్ష పార్టీకి అసోం ప్రజల అస్థిత్వం, గౌరవంపై ఆందోళన లేదు. అధికారంలోకి రావడమే కాంగ్రెస్? లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసమే ఓటర్ జాబితా సవరణను కాంగ్రెస్? వ్యతిరేకిస్తోంది. నేను ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది. అసోం ప్రజల ఆత్మగౌరవానికి, గుర్తింపును, భూమిని కాపాడేందుకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుంది. అసోంను శక్తిమంతమైన రాష్ట్రంగా చేయడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ ఇంజిన్? ప్రభుత్వం అసోం యువత కలలు నిజం చేసేందుకు కృషి చేస్తోంది." అని నరేంద్ర మోదీ అన్నారు.

### అసోం ఉద్యమంలో అమరులైనవారికి ప్రధాని




**నరేంద్ర మోదీ నివాళులు**

అంతకుముందు అసోం ఉద్యమంలో అమరులైనవారికి ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. పశ్చిమ బొరగావ్‌లో స్వాహిద్ స్మారకాన్ని సందర్శించిన మోదీ, అసోం ఉద్యమంలో అమరులైన 860 మందికి నివాళులు అర్పించారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ అమరుల వివరాలను ప్రధానికి వివరించారు. అంతకుముందు బ్రహ్మపుత్ర నదిలో క్రూయిజ్‌లో మోదీ ప్రయాణించారు. క్రూయిజ్‌లోనే 'పరీక్షా పే చర్చ'లో భాగంగా ప్రతిభావంతులైన 25 మంది విద్యార్థులతో ఆయన ముచ్చటించారు.

## ఆర్టీసీలో ప్రయాణం.. ఇకపై టికెట్ లేకుండానే!..
# డిప్యూటీ సీఎం భట్టి కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ : మహాలక్ష్మి పథకం కారణంగా ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ప్రజా భవన్‌లో ఆర్టీసీ, బీసీ సంక్షేమ శాఖ అధికారులతో భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. మహిళా ప్రయాణికుల ఉచిత బస్సు ప్రయాణాలకు ప్రత్యేక కార్డులు పంపిణీ చేయాలని సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌తో ఒప్పందం చేసుకోవాలని సూచించారు. ఈ కార్డులు తెలంగాణలోని ప్రతి మహిళకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీసీ బలోపేతం, కార్మికుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కీలకమైన చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళా సాధికారత దిశగా రాష్ట్రం ముందడుగు వేస్తోందన్నారు. ఇప్పటివరకు ఈ పథకం కింద 255 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదు అయినట్లు చెప్పారు.

**బీఆర్ఎస్ అధినేత నోట పాత పేరు..**
**కేసీఆర్ 'టీఆర్ఎస్' వ్యాఖ్యలు**



ప్రజా ప్రభుత్వ ఆవిరావేం తర్వాత ఆర్టీసీ పీఎఫ్ బకాయిలను రూ.1400 కోట్ల నుంచి రూ.660 కోట్లకు, సీసీఎస్ బకాయిలను రూ.600 కోట్ల నుంచి రూ.373 కోట్లకు తగ్గించామని తెలిపారు. పీఎం ఈ-డ్రైవ్ కింద హైదరాబాద్‌లో 2800 ఎలక్ట్రిక్ బస్సులు, నిజామాబాద్-వరంగల్ పట్టణాలకు 100 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. వీటికి అవసరమైన చార్జింగ్ స్టేషన్లు, మౌలిక సదుపాయాలను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**నాకు పునర్జన్మ ఇచ్చారు.. జీవితాంతం రుణపడి ఉంటా: పవన్ కల్యాణ్**

విద్యా సంవత్సర ప్రారంభానికి ముందే విద్యార్థులకు యూనిఫామ్‌లు, పుస్తకాలు, షూస్ పంపిణీ చేసే విధంగా సమన్వయం చేయాలని ఆర్థిక శాఖకు దిశానిర్దేశం ఇచ్చారు. నాయి బ్రాహ్మణ, రజక కుల వ ృత్తుల సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ బిల్లులను క్రమం తప్పకుండా విడుదల చేయాలని ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్న ఉప ముఖ్యమంత్రి, 100 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేసి కార్పొరేట్ తరహా భవనాల నిర్మాణం ప్రారంభించిందన్నారు. గురుకులాల మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీల కోసం రూ.152 కోట్లు విడుదల చేశామని తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మామిడి చెట్టు కింద గల్లీ లీడర్ బెదిరింపులు...

మొదటి పేజి తరువాయి

ఆయన వచ్చాక మాట్లాడుతానని చెప్పిందని తెలిపింది. అంతలోనే ఆ నాయకుడు తన ఫోన్ నుండి ఫోన్ చేసి ఇదిగో ఎమ్మెల్యేతో మాట్లాడండి అంటూ ఫోన్ ఇచ్చాడని బాధితురాలు పేర్కొన్నారు. ఫోన్‌లో మాట్లాడిన అనంతరం అది ఎమ్మెల్యే గొంతు కాదని అనుమానం వ్యక్తం చేయగా తాను గత 30 సంవత్సరాలుగా ఆ షాపుపైనే జీవనోపాధి పొందుతున్నానని, అవసరమైతే మా కుటుంబాన్ని చంపి అందులోనే పెట్టండి అని ఆవేదన వ్యక్తం చేశానని చెప్పింది. ఆ మాటలతో అవతలి వ్యక్తి ఫోన్ కట్ చేశాడని తెలిపింది. అనంతరం కొంత సేపటికి మళ్లీ అదే నాయకుడు వచ్చి మళ్లీ ఏమంటావు? అని అడిగాడని నాకు ఉన్న స్థలంలోనే ఉంటాను" అని చెప్పగానే, ఇది రోడ్డుకు అడ్డుగా ఉంది%ా% ఇక్కడ రోడ్డు వస్తుంది.అంటూ హెచ్చరించాడని తెలిపింది. నువ్వెందుకు అడుగుతున్నావ్? నువ్వేమైనా ఆఫీసర్‌వా?" అని ప్రశ్నించగానే, బుల్డోజర్ తీసుకొచ్చి కూల్చివేతకు పాల్పడ్డాడని ఆరోపించింది.నేను ఏ టైం అయినా దీనిని కూల్చగలను. అంటూ సదరు నాయకుడు బెదిరించాడని, ఆ రాత్రి అంతా షాపు ముందే గడిపిన తరువాత, తెల్లారి వచ్చి చూసే సరికి మొత్తం కూల్చివేసి ఉందని బాధితురాలు కన్నీటి పర్యంతమైంది. తన వద్ద అన్ని చట్టబద్ధమైన పత్రాలు ఉన్నప్పటికీ, అవన్నీ పట్టించు కోకుండా కూల్చివేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.ఇప్పుడు ప్రజల్లో తలెత్తుతున్న ప్రశ్నలు తీవ్రమైనవి.అసలు కూల్చి వేయమని చెప్పే అధికారం ఆ సదరు నాయకుడికి ఎవరు ఇచ్చారు? ఫోన్‌లో మాట్లాడిన ఆ అజ్ఞాత వ్యక్తి ఎవరు? ఏ అధికారంతో బాధితులను బెదిరింపులకు గురి చేశారు? అధికారం చేతిలో ఉందని, ఏదైనా చేయవచ్చనే అహంకారమేనా ఇది? అధికారం ఉందని రెచ్చిపోతే ఏ సమయంలో ఏదైనా జరగొచ్చని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని, అక్రమంగా కూల్చివేతలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

రామగుండంలో కూల్చివేతల పేరుతో ప్రజలపై నియంత ృత్వం...

ప్రశ్నించేవాడు లేకపోతే బెదిరింపు దారులు రాజ్యమేలుతారనే సామెత ఇప్పుడు రామగుండం నియోజకవర్గానికి కండ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. కూల్చివేతల పేరుతో ప్రజలపై నియంత ృత్వం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. నియోజకవర్గంలో మున్సిపల్ కూల్చివేతలు ప్రజల్లో తీవ్ర ఆగ్రహం, భయాందోళనలకు కారణమవుతున్నాయి. చట్టం, నిబంధనలు, అనుమతులు అన్నీ పక్కన పెట్టి, అధికార బలం వెనుక దాగి సాగుతున్న ఈ కూల్చివేతలు ప్రజాస్వామ్య వ్యవస్థకే మచ్చగా మారుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. సెట్‌బ్యాక్ వరకు మాత్రమే కూల్చివేతలు చేయాల్సిన



మున్సిపల్ అధికారులు,పర్మిషన్ ఉన్నంత వరకు వదిలివేయాల్సిన నిర్మాణాలపైనా దాడికి దిగడం పలు అనుమానాలకు తావిస్తోంది. రామగుండంలో ఇటీవల చోటు చేసుకున్న ఘటనల్లో ముందుగా నిబంధనల ప్రకారం కొంత భాగాన్ని మాత్రమే కూల్చివేసిన అధికారులు, అనంతరం రాజకీయ ఒత్తిళ్లకు లోబడి మొత్తం నిర్మాణాన్ని కూల్చేందుకు ప్రయత్నించినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరింత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, అధికారిక మున్సిపల్ యంత్రాలు కాకుండా, నెంబర్ లేని ప్రైవేట్ జెసిబీలను రంగంలోకి దింపి కూల్చివేతలు చేపట్టడం.ఇది ప్రభుత్వ యంత్రాంగం అధికారికంగా చేపట్టిన చర్యేనా..? లేక రాజకీయ నేతల ఆదేశాలతో సాగుతున్న అక్రమ చర్యలేనా..? అనే ప్రశ్నలు ప్రజల్లో మిన్నంటుతున్నాయి. అసలు అధికారులు ఎవరు.? ఎవరి ఆదేశాల మేరకు ఈ కూల్చివేతలు అని వ్యాపారులు, గ ృహ యజమానులు ప్రశ్నిస్తున్నారు. నోటీసులు లేకుండా సరైన వివరణ ఇవ్వకుండా ఒకేరోజులో ఆస్తులను నేలమట్టం చేయడం ద్వారా జీవనోపాధి కోల్పోతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల పర్మిషన్ పత్రాలు చూపించినా వాటిని పరిగణనలోకి తీసుకోకుండా కూల్చివేతలకు పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. కూల్చివేతల వెనుక కాంగ్రెస్ నాయకుల ఆదేశాలున్నాయనే ప్రచారం నియోజకవర్గం అంతటా జోరుగా సాగుతోంది. రాజకీయాలకు అతీతంగా, చట్ట బద్ధంగా వ్యవహరించాల్సిన మున్సిపల్ శాఖ, ఒక రాజకీయ పక్షానికి అనుకూలంగా పనిచేస్తోందా..? అనే సందేహాలు తలెత్తుతున్నాయి. ప్రజలు ప్రశ్నించలేని పరిస్థితిని స ృష్టించి, బెదిరింపులతో వ్యవహరించడం ద్వారా నియంత ృత్వ వాతావరణాన్ని నెలకొల్పుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ కూల్చివేతల కారణంగా చిన్న వ్యాపారులు, కూలీలు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ఏళ్ల తరబడి కూడబెట్టుకున్న సంపాదన కళ్లముందే ధ్వంసమవుతుండగా, అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.ప్రజల పక్షాన నిలబడాల్సిన పాలకులే ప్రజలపై బలప్రయోగం చేస్తే, ఇక న్యాయం కోసం ఎవరి వద్దకు వెళ్లాలి?" అనే ప్రశ్న ప్రతి ఇంటి నుంచి వినిపిస్తోంది. రామగుండంలో అభివ ృద్ధి పేరుతో జరుగుతున్న ఈ కూల్చివేతలు నిజంగా ప్రజా ప్రయోజనానికేనా..? లేక కొందరి రాజకీయ అజెండాల అమలుకేనా..? అన్నది స్పష్టత కావాల్సిన అంశం కానీ కూల్చివేతలపై సమగ్ర విచారణ జరిపి, చట్టబద్ధంగా వ్యవహరించిన అధికారులు ప్రజలకు వెల్లడించాలని, అక్రమంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేసి, బెదిరింపులతో పాలన సాగితే అది ప్రజాస్వామ్యం కాదని అదే రామగుండంలో నేడు కనిపిస్తున్న కఠిన సత్యం పలువురు పేర్కొంటున్నారు.

**ఎమ్మెల్యే పేరుతో బాధితురాలితో ఫోన్ లో మాట్లాడిన అజ్ఞాత వ్యక్తి ఎవరు...?**

ఎమ్మెల్యే పేరుతో బాధితురాలితో ఫోన్ లో మాట్లాడిన అజ్ఞాత వ్యక్తి ఎవరు అనేది ఇప్పుడు రామగుండం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. అసలు గల్లీ లీడర్ తన ఫోన్ నుండి ఎవరికి ఫోన్ చేశాడు. అవతలి వ్యక్తి నేను ఎమ్మెల్యేను మాట్లాడుతున్నాను అని చెప్పి బాధితురాలతో చెప్పడం వెనుక ఆంతర్యమేమిటి అనేదానిపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అలాగే సదురు గల్లీ లీడర్ ఇలా ఇంకెంత మందితో ఎమ్మెల్యే పేరుతో ఫోన్ లో మాట్లాడి ఇచ్చాడు అనే అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. నిజంగా ఎమ్మెల్యేనే మాట్లాడితే అధికారులను లేక సంబంధిత వారిని పంపించి బాధితులకు విషయాన్ని తెలియజేసేవారు కదా. అలా చేయకుండా ఇలా ఫోన్ లో ఎమ్మెల్యే పేరుతో మాట్లాడడం వెనుక ఇంకా ఎన్ని జరుగుతున్నాయో అనే సందేహాలు ప్రస్తుతం అందరిలోనూ నెలకొంటున్నాయి. దీనిపై పూర్తి విచారణ చేపట్టి సొంత పార్టీ గల్లీ లీడర్ తో పాటు ఒక ఎమ్మెల్యే పేరుతో మాట్లాడిన సదరు వ్యక్తి పేరును బయటపెట్టి చర్యలు తీసుకుంటారా లేదా అనేది వారికే తెలియాలని ప్రతిపక్ష పార్టీ నాయకులు ఘాటుగానే విమర్శిస్తున్నారు.

# సంపాదకీయం

## కులాల లెక్కలతో జాతి నిర్మాణమా

కఠోర వాస్తవాలకు అక్షర రూపాలుగా, సిద్ధాంతాలుగా నిలిచినవి ఒకపట్టాన అంతరించిపోవు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం నినాదాలు ఫ్రెంచ్ విప్లవంతో హోరెత్తాయి. అవి సాకారం కావాలన్న తపన మనుషుల్లో బలంగా ఉండబట్టే ఇప్పటికీ అవి మారుమోగుతున్నాయి. మనుషులను తట్టిలేపుతూనే ఉన్నాయి. కడలి ఆటుపోటుల్లా కొంతకాలం వాటికి ప్రాబల్యం పెరగొచ్చు. తరగొచ్చు. పూర్తిగా సమసిపోవటమంటూ ఉండదు. సోషలిజం పేరుతో ఏర్పాటైన రాజ్యాలన్నీ కుప్పకూలిన తర్వాత మార్క్సిజం ప్రపంచం నుంచే అంతరించిపోతుందనే భావన కలిగింది. మానవమేధపై 150 ఏళ్ల మార్క్సిస్టు భావాల నియంతృత్వం తొలగిపోయిందని ఘనంగా ప్రకటనలూ వెలువడ్డాయి. ప్రపంచాన్ని ఆర్థిక సంక్షోభాలు కుదిపివేస్తున్నప్పుడూ, పర్యావరణం ప్రమాదస్థాయికి చేరుతోందన్న హెచ్చరికలు ప్రబలుతున్నప్పుడూ పరిష్కారాల అన్వేషణలో ఆ భావాలకు ప్రాధాన్యం ఏదో విధంగా వస్తూనే ఉంది. వాటిల్లో కొన్ని ఇప్పటి పరిస్థితులకు సరిపోకపోవచ్చు. కొన్నిటిని పరిపుష్టం చేయాల్సి రావొచ్చు, కొన్నిటిని వదులుకోవాల్సీ రావొచ్చు. కానీ అన్నిటినీ పూర్తిగా పక్కకుపెట్టే స్థాయికి మానవ సమాజం ఇంకా ఎదగలేదు. సంపద పంపిణీలో న్యాయబద్ధత ఉండాలనే మనుషుల యుగయుగాల తపనకు అక్షరరూపం ఇవ్వబట్టే అవి అంతరించటం లేదు. అలాగే మన చేతల్లో, చేతనలో, మంచిచెడుల అంచనాల్లో, ఎక్కువ తక్కువ కొలతల్లో కులదృష్టి ప్రబలంగా ఉన్నంతవరకూ 90 ఏళ్ల క్రితం అంబేడ్కర్ వ్యక్తంచేసిన భావాలకూ కాలదోషం పట్టదు. 'కులం పునాదులపై మీరు దేన్నీ నిర్మించలేరు. ఆ పునాదిపై జాతిని నిర్మించలేరు. ఆ పునాదిపై నైతికతను స్థాపించలేరు. ఆ పునాదిపై దేన్ని నిర్మించినా అది పగుళ్లు వారుతుంది. అసంపూర్ణంగా మిగిలిపోతుంది' అని అంబేడ్కర్ ఆనాడు చేసిన హెచ్చరికలో ఎంతో ప్రగాఢత, కఠోర సత్యం ఉన్నప్పటికీ సమకాలీన భారతం అందుకు వ్యతిరేక దిశలోనే వెళుతోంది. కులాలవారీగా మనుషులను లెక్కించి ఆ మేరకు పదవులూ, ఉద్యోగాలూ, విద్యా సీట్లనూ పంచాలన్న విధానాన్ని ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఎంచుకుంటే.. బీజేపీ కూడా తన సిద్ధాంతాలను సవరించుకుని పరుగుపందెంలో రెండడుగులు ముందుకే వేసి అందరినీ ఆశ్చర్యపరచింది. లోక్‌సభ ఎన్నికల ప్రణాళికలో కులగణన గురించి ఒక్క ప్రస్తావన కూడా లేకుండా జాగ్రత్తపడిన బీజేపీ, బిహార్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునో, కాంగ్రెస్‌కు గట్టి రాజకీయ ప్రచారాస్త్రం లేకుండా చేయాలనో దానికి అనుకూలంగా నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది చివర నుంచి ప్రారంభమయ్యే జనాభాగణనలో కులాలను లెక్కించటానికి మంత్రివర్గం ఆమోదముద్ర కూడా వేసేసింది. కులాలకు సంబంధించి ఏ సమాచారాన్ని సేకరిస్తారన్న దాని గురించి ఇప్పటికింకా అధికారికంగా ఎలాంటి వివరాలు వెల్లడి కాలేదు. కులాల వారీగా తలలెక్కలు తేల్చినంత మాత్రాన సామాజిక, ఆర్థికస్థితిగతులపై కొత్తవెలుగులేవీ ప్రసరించవు. ఎస్సీ, ఎస్టీల గణనకు సంబంధించి ఇప్పటి వరకూ అనుసరిస్తున్న పద్ధతులను మాత్రమే ఇతర కులాల తలలెక్కల విషయంలో అనుసరిస్తే ఎవరు ఎక్కడ ఉన్నారో తెలియటం చాలా కష్టం. సంపదల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యాపరంగా ఒక కులం ముందంజలో ఉందా? బాగా వెనుకబడి ఉందా? అన్నది తెలుసుకోలేం. జనాభా లెక్కల్లో ఎస్సీ, ఎస్టీలు కులాలవారీగా ఎంతమంది ఉన్నారో తెలుస్తుంది. వారి అక్షరాస్యతా శాతాన్ని సులువుగా తెలుసుకోవచ్చు. పట్టణ, గ్రామీణాల్లో నివసించే శాతాలనూ గ్రహించొచ్చు. ఇంకాస్త కష్టపడి కూడికలు వేయగలిగితే విద్యా స్థాయిలనూ లెక్కించవచ్చు. వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగంలో ఎంతమంది పనిచేస్తున్నారో కూడా తెలుసుకోవచ్చు. ఇంతకుమించి సమాచారాన్ని తెలుసుకోలేం. కులంతో పాటు ఆర్థిక, ఉద్యోగ, విద్యా పరిస్థితులపై సర్వే చేపడితేనే కొంత సమగ్ర చిత్రం వస్తుంది. ఆస్తులు, సంపదల గురించి ప్రజలు పూర్తి సమాచారం వెల్లడించరు. అందుకే అది పరిమిత చిత్రంగానే ఉంటుంది. ఈ పరిమితి ఉన్నా బిహార్‌లో చేపట్టిన కుల సర్వేలోనే కొన్ని అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. వాటిని బహిరంగపరచారు. మిగతా సర్వేల విషయంలో అదీ జరగటం లేదు. తెలంగాణలో చేపట్టిన సర్వేలో తేలిన కీలక విషయాలను ఇప్పటికీ వెల్లడించలేదు. కర్ణాటకలోనూ అదే చేశారు. రాజకీయంగా సున్నితమనుకున్న సమాచారాన్ని తొక్కిపట్టటం ఒక అలవాటుగా మారుతోంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యా సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను వర్గీకరించటానికి ఏర్పాటు చేసిన జస్టిస్ రోహిణీ కమిషన్ ఇచ్చిన నివేదికను బహిర్గతం చేయలేదు. అయిదున్నర ఏళ్లు కసరత్తుచేసి రూపొందించిన నివేదికను వెల్లడించటానికి రాజకీయ అవసరం ఇంకా రాలేదు. అనధికారికంగా వెల్లడైన సమాచారం ప్రకారం కేంద్ర జాబితాలో 2,633 బీసీ కులాలు ఉంటే అందులో కేవలం 40 కులాలు.. మొత్తం రిజర్వేషన్లలో 50 శాతాన్ని దక్కించుకున్నాయి. 994 కులాలు ఒక్క ఉద్యోగాన్నీ, ఒక్క విద్యా సీటునూ పొందలేదు. 1400 కులాలకు 1 శాతం కంటే తక్కువ ప్రాతినిధ్యం లభించింది. బిహార్ కులసర్వేలో వెల్లడైన విషయాలను పరిశీలించినా తేలేది అదే. అక్కడ ప్రభుత్వ ఉద్యోగాలు 20,49,370 ఉంటే 6,21,481 ఉద్యోగాల్లో ఓబీసీలు (జనాభాలో 27శాతం) ఉన్నారు. ఓబీసీల కంటే జనాభాలో ఎక్కువ ఉన్న ఈబీసీలకు (36శాతం) 4,61,725 ఉద్యోగాలు మాత్రమే దక్కాయి. మొత్తంగా చూస్తే బీసీలకు ఉద్యోగాల్లో 52శాతం వరకూ ప్రాతినిధ్యం లభించినా విడివిడి కులాల పరంగా లెక్కిస్తే నాలుగైదు కులాల ఆధిపత్యమే

# సైబర్ మోసాలకు ఏఐ విరుగుడు

టెలికమ్యూనికేషన్లు, ఇంటర్నెట్ వినియోగదారులపై రకరకాలుగా వల విసురుతున్న సైబర్ నేరగాళ్లు భారీ స్థాయిలో ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారు. డిజిటల్ అరెస్టుల పేరిట దోచుకుంటున్నారు. ఇలాంటి మోసగాళ్లకు కృత్రిమ మేధ (ఏఐ) బాగా ఉపకరిస్తోంది. ఇప్పుడీ ఉపద్రవాన్ని ఎదుర్కోవడం టెలికం రంగం ముందున్న పెద్ద సవాలు. అయితే, ఈ సమస్యను ఎదుర్కోవడానికి ఏఐనే ఆయుధంగా మార్చుకోవాల్సి ఉంది. మానవ మేధతో చేసే పనులను యంత్రాలతో, అల్గోరిథమ్‌లతో చేయించడానికి తోడ్పడేదే ఏఐ. యంత్రాల్లో మానవ మేధను పోలిన నైపుణ్యాన్ని చొప్పించడం ఏఐ పని. అది ఇప్పటికే మానవుడికి తెలిసినదానికి మరింత పదునుపెట్టి ఉపయోగించుకోవడానికి తోడ్పడుతుందే తప్ప తెలియనిదాన్ని, కొత్త విషయాలను ఆవిష్కరించలేదు. మనిషి చాలా శ్రమించి, ఎంతో జాగ్రత్తగా చేయాల్సిన పనులను ఏఐ వేగంగా అవలీలగా చేసేయగలదు. అయితే, అవి ఎక్కువగా రొటీన్‌గా చేసే పనులే ఉంటాయి. డబ్బు, అధికారాలను మంచికీ చెడుకీ ఉపయోగించగలిగినట్లే- ఏఐని నిర్మాణాత్మక కార్యాలకూ, వినాశకర పనులకూ వాడొచ్చు. ఈ క్రమంలోనే సైబర్ నేరగాళ్లు జనాన్ని లాఘవంగా దోచుకోవడానికి ఏఐని దుర్వినియోగం చేస్తున్నారు. అయితే, అలాంటి నేరగాళ్ల ఆట కట్టించడానికి కృత్రిమ మేధ అంతకన్నా సమర్థంగా ఉపకరిస్తుంది.

### డిజిటల్ ఇంటెలిజెన్స్...

కేంద్ర టెలికం విభాగంలో వైర్‌లెస్ ప్లానింగ్, సమన్వయ విభాగ ఛత్రం కింద రేడియో ఫ్రీక్వెన్సీలను కేటాయించే స్థాయీ సలహా సంఘం(శాక్ఫా) ఒకటుంది. అది టెలికం స్పెక్ట్రమ్ నిర్వహణకు, అనుమతుల ప్రక్రియ వేగవంతానికీ ఏఐని ఉపయోగిస్తోంది. భారతదేశంలో వైర్‌లెస్ సర్వీసులకు గిరాకీ పెరిగిపోతున్న ఈ సమయంలో శాక్ఫా తన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తోంది. దేశంలో వినియోగదారుల సంఖ్య ఎక్కడ ఎక్కువగా ఉందో నిర్ధారించి అక్కడ కొత్త సెల్ టవర్ల ఏర్పాటుకు ఏఐ తోడ్పడుతుంది. టెలికం టవర్ల పరిస్థితి ఎలా ఉందో కనిపెట్టడానికి ఏఐ చోదిత డ్రోన్లు ఉపకరిస్తాయి. స్మార్ట్ స్పెక్ట్రమ్ మేనేజ్‌మెంట్‌కు ఏఐ కీలకమవుతుంది. విమానాశ్రయాల దగ్గర్లో ఎంత ఎత్తులో టవర్లు నిర్మించాలో ఏఐ సలహాలిస్తుంది. తద్వారా విమాన ప్రమాదాలను నివారిస్తుంది. నెట్‌వర్క్ పనితీరు సమర్థంగా ఉండేలా చూడటానికీ, విద్యుత్ కోత, అంతరాయాల గురించి ముందే హెచ్చరించడానికీ, నివారించడానికి కూడా ఏఐ తోడ్పడుతుంది. ఖాతాదారులకు ప్రత్యేక సేవలు అందించడమే కాదు, వైర్‌లెస్ నెట్‌వర్క్‌లపై సైబర్ దాడులను అడ్డుకుంటుంది. ఫోర్జరీని, నకిలీ పత్రాలతో ఫోన్ కనెక్షన్లను తీసుకున్నవారిని వేగంగా కనిపెట్టడానికి టెలికం విభాగం ఏఐ, బిగ్‌డేటాలను ఉపయోగిస్తోంది. 2025 ఆగస్టులో అలా 82 లక్షల కనెక్షన్లను గుర్తించి తొలగించింది. సైబర్ నేరగాళ్లు భారతీయ ఫోన్ నంబర్లతో విదేశాల నుంచి కాల్స్ చేసి మనవాళ్లను మోసగిస్తున్నారు. ఆ కాల్స్‌ను గుర్తించి నిరోధించే పద్ధతిని టెలికం శాఖ, టెలికం సర్వీస్ ప్రొవైడర్లు రూపొందించారు. ఇలాంటి నేరాలను నివారించడానికి టెలికం విభాగం డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫాం(డీఐపీ)ను ప్రారంభించింది. ప్రస్తుతం రిజర్వు బ్యాంకుతోపాటు పలు బ్యాంకులు,




పోలీసు, భద్రతా విభాగాలు, టెలికం సర్వీసు ప్రొవైడర్లు (టీఎస్పీ), ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్(ఐ4సీ)తోపాటు మొత్తం 540 సంస్థలు డీఐపీలో చేరాయి. సైబర్ నేరాల గురించి హెచ్చరించడానికి టెలీకమ్యూనికేషన్ల విభాగం టెలికం సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ (టీఎస్‌వోసీ)ను నెలకొల్పింది. ఫిషింగ్ కాల్స్, నకిలీ ఎస్ఎంఎస్‌లను నిరోధించడానికి ఏఐ, మెషీన్ లెర్నింగ్‌లను ఉపయోగించాల్సిందిగా ట్రాయ్ టెలికం కంపెనీలకు సూచించింది. 2020 జనవరి 10న ప్రారంభమైన ఐ4సీ సైబర్ నేరాలపై పోరులో పోలీసు, ఇతర భద్రతా సంస్థలతో చేతులు కలిపి పనిచేస్తోంది. టీఎస్పీలు నియోగించిన ఏఐ యంత్రాంగం 2024సెప్టెంబరు- 2025జూన్ మధ్య 4,830 కోట్ల స్పామ్ కాల్స్‌ను గుర్తించి, 3.20లక్షల బోగస్ లింకులను అడ్డుకుంది. 2025 సెప్టెంబరు నుంచి ఆర్ జియో, ఎయిర్ టెల్ సంస్థల ఏఐ ఆధారిత యంత్రాంగాల చలవతో ఖాతాదారులకు సైబర్ మోసాల వల్ల నష్టాలు 68.7 శాతం తగ్గాయి. మరో టెలికం సంస్థ వీఐ 25 కోట్ల మోసపూరిత ఎస్ఎంఎస్‌లను అడ్డుకుంది. 2025 మధ్య నుంచి బీఎస్ఎన్ఎల్ జాతీయ యాంటీ స్పామ్, యాంటీ ఫిషింగ్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టింది. బీఎస్ఎన్ఎల్‌తో క్లౌడ్ కమ్యూనికేషన్ల ప్రొవైడర్ టాన్లా చేతులు కలిపింది. టెలికం రంగంలోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలన్నీ సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయడానికి తమ స్థాయిలో కృషి చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం సైతం కాలర్ ఐడీ, కాలింగ్ నేమ్ ప్రెజెంటేషన్ (సీనాప్) సౌకర్యాలను ప్రవేశపెట్టనుంది.

పెట్టుబడులు అవసరం

ఈ ఏడాది అక్టోబరులో దిల్లీలో జరిగిన ఇండియా మొబైల్ కాంగ్రెస్ సదస్సులో ప్రధాని మోదీ మాట్లాడుతూ- ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, 6జీ, శాటిలైట్ కమ్యూనికేషన్లు, టెలికం, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ ఉత్పత్తిలో, సైబర్ నేరాల నిరోధంలో భారత్ పురోగతిని వివరించారు. డిజిటల్ అంతరాలను అధిగమించడానికి ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ కల్పించాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఏదిఏమైనా ఏఐలో భారతీయ టెలికం రంగం పురోగమించాల్సింది ఎంతో ఉంది. ఏఐ మౌలిక వసతుల సృష్టికి భారీ పెట్టుబడులు అవసరం. ఏఐ, మెషీన్ లెర్నింగ్‌లలో నిపుణ సిబ్బంది కొరతను తీర్చాలి. 2024లో సైబర్ మోసాల వల్ల భారతీయులు సుమారు రూ.22,845 కోట్లు నష్టపోయారు. అంతకుముందు ఏడాదిలో కోల్పోయింది రూ.7,465 కోట్లు. అంటే ఒక్క ఏడాదిలో 206 శాతం ఎక్కువ సొమ్మును మోసగాళ్లు కాజేశారన్న మాట. పరిస్థితి ఇలాగే ఉంటే ఈ ఏడాది భారతీయులు నష్టపోయే మొత్తం రూ.1.2 లక్షల కోట్లకు పైగానే ఉంటుందని కేంద్ర హోంశాఖ తెలిపింది. ప్రభుత్వం, మీడియా సంస్థలు ఎంతగా హెచ్చరిస్తున్నా విద్యావంతులు కూడా సైబర్ నేరగాళ్ల బారిన, డిజిటల్ అరెస్టుల ఉచ్చులో చిక్కుకుంటుండటం శోచనీయం. ఇలాంటి మోసాలను ముందుగానే గుర్తించి నివారించడానికి ఏఐని మరింత సమర్థంగా ఉపయోగించాల్సిన అవసరం ఉంది.

# అమెరికా ఆర్థికానికి సౌదీ 'చమురు'

పశ్చిమాసియాలో కీలక పరిణామాలు సంభవిస్తున్న వేళ సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్) అమెరికా యాత్ర జరిపారు. రెండు దేశాల మధ్య సంబంధాల పునరుద్ధరణకు అలా రంగం సిద్ధమైంది. ఎంబీఎస్‌కు వాషింగ్టన్‌లో ఘన స్వాగతం లభించడం, సౌదీ పట్ల అమెరికా వైఖరిని చాటిచెప్పింది. పశ్చిమాసియాలో పాగా వేయడానికి చైనా ప్రయత్నిస్తుండటంతో సౌదీ తన పట్టు నుంచి జారిపోకుండా అమెరికా జాగ్రత్త పడుతోంది. మొదటి నుంచీ సౌదీ-అమెరికా సంబంధాలకు చమురు వ్యాపారమే పునాది. చమురును డాలర్లలో విక్రయించడం అమెరికాకు లాభదాయకంగా ఉంటూ వస్తోంది. దీనికి ప్రతిగా సౌదీకి అమెరికా రక్షణ ఛత్రం అందించింది. ఇది ఉభయులకూ ప్రయోజనకరమైన బంధం. కానీ కొన్నేళ్లుగా ద్వైపాక్షిక సంబంధాలలో అనిశ్చితి చోటుచేసుకుంది. అమెరికా పూర్వ అధ్యక్షుడు బైడెన్ సౌదీ ప్రభుత్వం మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడిందని ఆరోపిస్తూ ఆ దేశాన్ని దూరంపెట్టినట్లుగా వ్యవహరించారు. తరవాత సౌదీ పర్యటనకు వెళ్లినా రెండు దేశాల మధ్య మునుపటి సౌహార్ద భావం కొరవడింది. అయినా ఆచరణీయ దృక్పథంతో, వ్యాపార మనస్తత్వంతో, భవిష్యత్తుపై దృష్టితో ఎంబీఎస్ తెగేదాకా లాగకుండా సంయమనం పాటించారు. చమురుపై ఆధారపడటం తగ్గించి సౌరశక్తి, కృత్రిమ మేధ సాయంతో సౌదీని ఆధునిక ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో విజన్-2030ని చేపట్టారు. దాని కింద పలు మెగా ప్రాజెక్టులు చేపట్టారు. అవన్నీ విజయవంతంగా పూర్తికావాలంటే అమెరికా, ఐరోపా, చైనా వంటి దేశాలతో సహకారం, ఆర్థిక భాగస్వామ్యం తప్పనిసరి అని ఎంబీఎస్‌కు తెలుసు. బైడెన్ తరవాత అధికారంలోకి వచ్చిన ట్రంప్‌ది కూడా వ్యాపార మనస్తత్వం కావడంతో ఇరుపక్షాల మధ్య సహజంగానే సాన్నిహిత్యం ఏర్పడుతోంది.

### ట్రంప్ పశ్చిమాసియా అజెండా

గాజాలో ఇజ్రాయెల్-హమాస్ పోరును ముగింపజేయడం, ఇరాన్ అణ్వస్త్ర తయారీ సామర్థ్యాన్ని దెబ్బతీయడం ట్రంప్ లక్ష్యాలు. తదనుగుణంగా ఆయన దృఢమైన చర్యలు తీసుకున్నారు. వైరి వర్గాలను సంప్రదింపులకు దిగేలా ఒత్తిడి చేశారు. అబ్రహాం ఒప్పందాలను అమలు చేయడం, ఇండియా పశ్చిమాసియా ఆర్థిక నడవా(ఐమెక్) ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడం ట్రంప్ అజెండాలో ముఖ్యభాగాలు. పశ్చిమాసియాలో తన అజెండా అమలుకు అల్లుడు జేరెడ్ కష్నర్‌నూ, మాజీ దౌత్యవేత్త స్టీవెన్ విట్కాఫ్‌నూ నియమించారు. బైడెన్ హయాంలో పశ్చిమాసియాలో కోల్పోయిన అమెరికా



పలుకుబడిని పునరుద్ధరించడానికి వీరు తెరవెనక కృషి చేశారు. వారి ప్రయత్నాలు తాత్కాలికంగా ఫలించినట్లే కనిపిస్తున్నాయి. కానీ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పాలస్తీనాకు నిజమైన స్వయంప్రతిపత్తిని ఇవ్వడానికి సిద్ధంగా లేరు. దాంతో గాజా యుద్ధం ఇప్పట్లో ముగుస్తుందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గాజా పునర్నిర్మాణం కోసం ట్రంప్ రచించిన ప్రణాళికలకు ఇజ్రాయెల్ అంతర్గత రాజకీయాలు అడ్డుతగులుతున్నాయి. గాజాలో శాంతి సాధనకు ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల ప్రణాళికను ఐరాస భద్రతా మండలి ఆమోదించింది. ఈ క్రమంలో శాంతి స్థాపనకు ట్రంప్ ప్రయత్నాలు ఫలిస్తాయా అన్నది వేచిచూడాలి. గతంలో సౌదీ-ఇజ్రాయెల్ సంబంధాలు మెరుగుపడితేనే, సౌదీ-అమెరికా బంధం బలోపేతం అవుతుందనన్నట్లుగా వాషింగ్టన్ భావించేది. ట్రంప్ ఆ లంకెను తెంచేశారు. ఇజ్రాయెల్‌తో సంబంధాల మెరుగుదల అనేది ఇప్పట్లో సాధ్యమయ్యేది కాదని ఎంబీఎస్ అమెరికా పర్యటనలో తేల్చేశారు. హమాస్‌తో యుద్ధం విషయంలో పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ పట్ల వ్యతిరేకత తగ్గకపోవడమే ఇందుకు కారణం. ప్రభుత్వాలు ఇజ్రాయెల్‌తో సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చుకోవాలని అభిలషిస్తున్నా ప్రజాభిప్రాయం కారణంగా కుదరకపోవచ్చు. అందుకే నేరుగా అమెరికాతో సంబంధాల బలోపేతానికే ఎంబీఎస్ అగ్రప్రాధాన్యం ఇస్తున్నారు. ట్రంప్ కూడా ఈ వాస్తవాన్ని అంగీకరించారు.

### ఉభయతారకంగా...

కృత్రిమ మేధ(ఏఐ), సెమీకండక్టర్ల వంటి అధునాతన సాంకేతికతల సముపార్జనకు సౌదీ అరేబియా ఆసక్తిగా ఉంది. చమురు సంపన్న సౌదీ నుంచి భారీ పెట్టుబడులను అమెరికా ఆశిస్తోంది. చమురుతో వచ్చే సంపాదనపైనే ఆధారపడితే చాలదని గ్రహించిన ఎంబీఎస్ అమెరికా టెక్ పరిశ్రమల్లో పెట్టుబడులకు అంగీకరించారు. అగ్రరాజ్యంతో రక్షణ బంధాన్ని పెంచుకోవాలని నిశ్చయించారు. సౌదీ పెట్టుబడులకు ప్రతిగా అత్యాధునిక ఎఫ్-35 యుద్ధ విమానాల విక్రయానికి ట్రంప్ సుముఖంగా ఉన్నారు. దోహాలో హమాస్ నాయకులపై ఇజ్రాయెల్ దాడి, ఇరాన్ ముప్పును దృష్టిలో ఉంచుకుని స్వీయరక్షణకు ఎఫ్-35లు అవసరమేనని సౌదీ భావిస్తోంది. అది నెరవేరే రోజు సమీపిస్తోంది. ఏఐ, చిప్ తయారీ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సెంటర్లకు నెలవులుగా రూపాంతరం చెందాలని సౌదీ అరేబియా, యుఏఈ ఆశిస్తున్నాయి. ఈ రూపాంతరీకరణ చైనా ద్వారా కాకుండా తన ద్వారానే జరగాలని అమెరికా భావిస్తోంది. దానికి అన్ని రకాలుగా తోడ్పడతానని సౌదీకి భరోసా ఇచ్చింది. ఈ క్రమంలోనే అమెరికా గత అధ్యక్షులకు భిన్నంగా ట్రంప్ పశ్చిమాసియాకు మళ్లీ అగ్ర ప్రాధాన్యం కల్పిస్తున్నారు.

# కోరుకుందాం మనసారా!

పుట్టిన రోజని కాస్త తొందరగా లేచి, తయారయ్యి, దగ్గర్లోని గుడికెళ్లి దర్శనం చేసుకున్నాను. గుడిమెట్ల మీద కూర్చుని కొబ్బరి ముక్కను నోట్లో వేసుకుంటూ అటువైపు చూశాను. పెళ్లై వారం కూడా అయినట్లు లేదు. పసుపు రాసుకున్న ఆ అమ్మాయి కాళ్లు పచ్చగా పసిడి రంగులో మిలమిలలాడుతున్నాయి. గంధం పూసిన బుగ్గలు నిగనిగా మెరుస్తున్నాయి. జడ పొడవునా కనకాంబరాలు కళకళలాడుతున్నాయి. భుజం చుట్టూ చేయి వేసి అతడేదో అన్నాడు, సిగ్గు బరువు మోయలేక ఆమె కళ్లు రెండూ కిందికి వాలిపోయాయి. అన్యోన్యంగా ఉన్న ఆ జంటను చూడగానే మనసులో ఒకలాంటి హాయి! సంతకు వెళ్లి కావాల్సిన కూరగాయలన్నీ కొనుక్కుని ఇంటిముఖం పట్టాను. రోడ్డుకు అవతలివైపు మరో జంట కనిపించింది. మూడేళ్ల కూతుర్ని భుజాల మీద కూర్చోబెట్టుకుని, కింద పడకుండా ఒక చెయ్యి ఆమె వీపు మీద వేసి, మరో చేత్తో కిరాణా సామాను ఉన్న సంచిని పట్టుకున్నాడు భర్త. అతని పక్కనే తలపైన చిన్న కట్టెలమోపుతో చంకలో బుడ్డోణ్ని ఎత్తుకుని, మరో చేత్తో టిఫిను డబ్బా పట్టుకుని ఉంది భార్య. మొక్కజొన్న పొత్తులు అమ్ముతున్న ముసలావిడ దగ్గర బేరమాడుతున్నారు. బాధ్యతా బంధమూ పెనవేసుకున్నట్లున్న ఆ కుటుంబాన్ని చూడగానే కడుపు నిండిపోయింది! రోజంతా ప్రయాణం చేసి అలసిపోయి ఉన్న సూర్యుణ్ని సాగనంపడానికి వాకింగ్ పేరు చెప్పి చెరువు గట్టునున్న పార్కుకు వెళ్లాను. అటునుంచి ఇటు, ఇటునుంచి అటు రెండు రౌండ్లు నడిచి ఒక బెంచీలో కూలబడ్డాను. వారాంతం అనేమో ఫోన్లకి సెలవిచ్చి చాలా మందే పార్కుకు వచ్చారు. చిన్న చిన్న పిల్లలు, రంగు రంగుల దుస్తుల్లో సీతాకోక చిలుకలల్లే తుళ్లుతున్నారు. బుజ్జి బుజ్జి పాదాలకు బుల్లి బుల్లి బూట్లు వేసుకుని, అడుగేసినప్పుడు అవి కీచు కీచుమంటుంటే ఇంకొంచెం హుషారుగా పరుగులు పెడుతున్నారు. వారిని మురిపెంగా చూసుకుంటున్న అమ్మానాన్నల ఆనందం చూడగానే, అప్పటివరకూ అలసిన శరీరం సేదతీరినట్లు అనిపించింది. పక్క బెంచీ వైపు చూద్దును కదా డెబ్భైల్లో ఉన్న ఒక జంట... ప్రశాంతంగా కూర్చుని కబుర్లు చెప్పుకొంటూ వేయించిన వేరుశనగ



పప్పు కొనుక్కుని తింటున్నారు. అది చూసి నా కడుపు ఇంకా నిండిపోయిందనుకోండి! గుళ్లో పడుచు జంటతో మొదలుపెట్టి పార్కులో పిల్లలూ పెద్దల వరకూ ఎంతో సహజాతిసహజంగా ఉన్న ఆ దృశ్యాలను చూసినప్పుడు కలిగిన మానసిక అనుభూతిని మాటల్లో చెప్పలేం. ఎక్కడైనా, ఎవర్ని చూసినా మనకలాంటి అనుభూతి కలిగినప్పుడు వాళ్లందరూ చల్లగా ఉండాలని, వారి అనుబంధం కలకాలం ఉండిపోవాలని, సంతోషం వారి గుండెల్లో ఎప్పటికీ నిండిపోవాలని ఒకసారి మనసారా కోరుకుందాం. మనకోసం కాకుండా పక్కవాళ్ల కోసం కోరుకున్న కోరిక తప్పక నెరవేరుతుందట. మనం కూడా ఏదో ఒక రోజు, ఎవరికో ఒకరికి పక్కవాళ్లం అవుతాం కదా! ఏమంటారు?

# హిందుత్వ ఆధారంగా సంఘటితం కావాలి...

భారత్‌ను విశ్వగురు స్థానంలో ప్రతిష్టించాలి....







బిజినేపల్లి, **ఆకాంక్ష డిసెంబర్ 21:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సమాజ పరివర్తననే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం పని చేస్తోందని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ నాగయ్య అన్నారు. సంఘ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం పాలెం గ్రామంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు నిర్వహించిన పదసంచలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం,దేశ అభివ ృద్ధికి దోహదపడటం, విద్య, ఆరోగ్య, సామాజిక సంక్షేమ రంగాల్లో సేవాభావంతో పని చేయడమే సంఘ ధ్యేయమని స్పష్టం చేశారు.దేశవ్యాప్తంగా విస్తరించిన ఆర్ఎస్ఎస్ యువత, మహిళలు, రైతులను శక్తివంతం చేస్తూ సమాజ పురోగతికి దిశానిర్దేశం చేస్తోందని పేర్కొన్నారు. హిందూ ధర్మం, హిందూ సంస్క ృతిని పరిరక్షిస్తూ జాతీయ సమైక్యతను బలోపేతం చేయడమే లక్ష్యంగా సంఘ కార్యకలాపాలు సాగుతున్నాయని తెలిపారు. 1925లో స్థాపితమైన ఆర్ఎస్ఎస్ వ్యక్తి నిర్మాణాన్ని కేంద్రంగా చేసుకుని పరిస్థితులకు అనుగుణంగా వివిధ రంగాల్లో అనుబంధ సంస్థలను ఏర్పాటు చేస్తూ స్వాభిమానంతో కూడిన సేవాభావ కార్యకర్తలను తీర్చిదిద్దుతోందని వివరించారు.శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రతి గ్రామంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సభ్యత్వాన్ని విస్తరించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. సంఘ వికాసంతో పాటు దేశ అంతర్గత వ్యతిరేక శక్తులను అధిగమిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులను సంఘటితం చేసి అతిపెద్ద స్వఛ్ఛంద సంస్థగా ఆర్ఎస్ఎస్ నిలిచిందని అన్నారు. ప్రక ృతి వైపరీత్యాల సమయంలో సేవా కార్యక్రమాలు, సమాజ బలోపేతం సామాజిక సామరస్యం, నైతిక విలువల ప్రోత్సాహం ద్వారా దేశ అభివ ృద్ధికి తోడ్పడుతున్నట్టు తెలిపారు.భారతీయ సంస్క ృతి, విలువలను కాపాడటం, జాతీయ సమైక్యతపై అవగాహన కల్పించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకు రావడానికి ఆర్ఎస్ఎస్ క ృషి చేస్తోందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాట కాలంలోనే సంఘస్థాపన జరిగిందని గుర్తు చేస్తూ, స్వాతంత్ర్యం అనంతరం దేశాన్ని మళ్లీ విశ్వగురు స్థానంలో ప్రతిష్టించేందుకు సమాజమంతా ఏకమవ్వాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.సమాజ పరివర్తన కోసం సామాజిక సమరసత,పర్యావరణ పరిరక్షణ స్వఆధారిత జీవనం, పౌర విధుల ఆచరణ, కుటుంబ ప్రబోధన్ వంటి పంచ పరివర్తన కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అనంతరం గ్రామ పురవీధుల గుండా స్వయం సేవకులు శిస్రమైన క్రమశిక్షణతో పదసంచలన్ నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పతాంజలి యోగ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వస్పురి శివుడు, గ్రామ కార్యవాహ వాసవి రామక ృష?, జాకీర్ హుస్సేన్, మహేష్, ముఖ్య శిక్షక్ కొంకలి మధు, శ్రీ వెంకటేశ్వర రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం రద్దుకు బీజేపీ కుట్ర...

### విబిజి రామ్‌జీ బిల్లును వెనక్కి తీసుకోవాలి...




మెదక్.**ఆకాంక్ష డిసెంబర్ 21:** ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి కొత్త సంక్షేమ పథకంగా మలచేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్న విబిజి రామ్‌జీ బిల్లు 2025ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని సీపీఎం పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం రద్దుకు ఇది కుట్రేనని ఆమె తీవ్రంగా విమర్శించారు. ఆదివారం మెదక్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న విబిజి రామ్‌జీ బిల్లు ప్రతులను దగ్ధం చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కడారి నర్సమ్మ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకాన్ని కొత్త పథకంగా మార్చాలనే నిర?యం పేద ప్రజల హక్కులను కాలరాస్తుందన్నారు.ఉపాధి హామీ పథకాన్ని సీపీఎం పార్టీ సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించిందని, గత 25 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఈ పథకం అమలులో ఉందన్నారు. కోట్లాది గ్రామీణ కార్మికులు ఈ పథకం ద్వారా ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ప్రస్తుతం డిమాండ్ ఆధారంగా నడుస్తున్న ఉపాధి హామీని అవసరాల పేరుతో నియంత్రించే విధానంగా మార్చాలని బీజేపీ ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు.మాత్మా గాంధీ ఉపాధి హామీ పథకానికి పేరు మార్చి విబిజి రామ్‌జీ పేరుతో బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడం ద్వారా గాంధీజీని అవమాన పరుస్తున్నారని అన్నారు. దేవుడి పేరును వినియోగిస్తూ పేద ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.గత 20 సంవత్సరాలుగా విజయవంతంగా కొనసాగుతున్న ఈ పథకం గ్రామీణ పేదల జీవనాధారంగా మారిందన్నారు. బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి కేటాయింపులను 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గించి కార్మికులకు తీవ్ర నష్టం కలిగించారని పేర్కొన్నారు. ఈ బిల్లుతో పెట్టుబడిదారులు,కాంట్రాక్టర్లకు మేలు చేసేలా మార్పులు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు.వికసిత్ భారత్%--%2047' పేరుతో ఈ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.అన్ని రాజకీయ పార్టీలు ఈ బిల్లును పార్లమెంటులో తీవ్రంగా వ్యతిరేకించాలని కడారి నర్సమ్మ పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకం పేరుతోనే యథావిధిగా కొనసాగించాలి అని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోరింకల మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు అజయ్, సంతోష్, ఏరియా కమిటీ సభ్యులు లచ్చాగౌడ్, నాయకులు కొమురయ్య, యాదగిరి, సత్తెమ్మ, సాయిలు, సత్తయ్య, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లా విద్యార్థుల తైక్వాండో ప్రతిభకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు..



నాగర్‌కర్నూల్. **ఆకాంక్ష డిసెంబర్ 21:** నాగర్‌కర్నూల్ జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో తమ ప్రతిభను చాటుతూ జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని శ్యాంస్ ఫంక్షన్ హాల్లో 8వ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను ముఖ్య అతిథిగా హాజరైన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీక ృష? ప్రారంభించారు. ఈ పోటీల్లో పాల్గొన్న నాగర్‌కర్నూల్ జిల్లా తైక్వాండో విద్యార్థులు మొత్తం నాలుగు గోల్డ్ మెడల్స్ సాధించి ప్రత్యేక గుర్తింపు పొందారు. పుంసే గర్ల్స్ సబ్ జూనియర్ విభాగంలో తేజ వర్షిని గోల్డ్ మెడల్ సాధించగా, పుంసే క్యాడెట్ విభాగంలో సిరి చందన గోల్డ్ మెడల్ గెలుచుకున్నారు. అలాగే పుంసే సీనియర్ గర్ల్స్ విభాగంలో శ ృతి గోల్డ్ మెడల్ సాధించగా, పుంసే బాయ్స్ సబ్ జూనియర్ విభాగంలో గౌతమ్ రాజ్ గోల్డ్ మెడల్ సాధించి విజేతలుగా నిలిచారు.గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులకు నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నాగేశ్వర్ రావు పాండు చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను నాగర్‌కర్నూల్ జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ తెప్ప శ్రీను, జిల్లా జనరల్ సెక్రటరీ రవికుమార్, ట్రెజరర్ మాస్టర్ స్వాతి, తైక్వాండో అసోసియేషన్ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు హ ృదయపూర్వకంగా అభినందించారు.రాష్ట్రస్థాయిలో సాధించిన ఈ విజయాలు జిల్లాలో క్రీడల అభివ ృద్ధికి నిదర్శనమని, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా మరిన్ని విజయాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

## మోడీ అమిత్ షా నియంతృత్వ పాలనను తరిమికొట్టాలి...

### ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి పిలుపు...



నాగర్‌కర్నూల్.**ఆకాంక్ష డిసెంబర్ 21:** కేంద్రం రాజకీయంగా ఉత్కంఠతను సంతరించుకుంది. కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి అమిత్ షా దేశంలో నియంత ృత్వ పాలన కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలపై కుట్ర పూరితంగా కేసులు నమోదు చేయిస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ నియంత ృత్వ పాలనకు ముగింపు పలికే వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఆదివారం ఏఐసిసి పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ ధర్నాకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి క ృషా?రావు హాజరయ్యారు.జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావడంతో ధర్నా ప్రాంగణం జనసంద్రమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యానికి పూర్వమే ప్రజలను చైతన్యం చేసేందుకు ప్రారంభించిన నేషనల్ హెరాల్డ్ పత్రికను అడ్డం పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఏఐసిసి అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమంగా కేసులు నమోదు చేయడం దుర్మార్గమైన రాజకీయ కుట్రగా అభివరి?ంచారు. కోర్టులు సంబంధం లేదని స్పష్టం చేసిన మనీ లాండరింగ్ కేసులను మళ్లీ తెరపైకి తెచ్చి వేధింపులకు పాల్పడటం కేంద్ర ప్రభుత్వ అహంకార పాలనకు నిదర్శనమని ధ్వజమెత్తారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు ప్రధాని అయ్యే అవకాశాలు ఉన్నప్పటికీ, దేశ ప్రయోజనాల కోసం త్యాగాలు చేసి ఒక విద్యావేత్తను ప్రధాని చేసే అవకాశం కల్పించారని ఆయన గుర్తుచేశారు. అటువంటి నాయకులపై తప్పుడు కేసులు బనాయించి ప్రజల ద ృష్టిని మళ్లించేందుకు ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించే వరకు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి చైతన్యం తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. తప్పుడు కేసులకు భయపడేది లేదని స్పష్టం చేస్తూ, పోరాటాన్ని మరింత ఉధ ృతం చేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంశీక ృష?, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్‌తో పాటు వివిధ మార్కెట్ కమిటీ చైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు మార్మోగించడంతో జిల్లా కేంద్రం రాజకీయంగా హోరెత్తింది.

## మహాత్మా గాంధీ పేరును తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర....



కొమురవెల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 21:** పేదల కడుపు నింపేందుకు కాంగ్రెస్ పార్టీ 20 సంవత్సరాల క్రితం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఎంజీఎన్ఆర్ఈజీఏ ను రద్దు చేయడానికి, అలాగే జాతిపిత మహాత్మా గాంధీ పేరును పథకం నుంచి తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా బిల్లును ప్రవేశ పెట్టడం ఆందోళనకరమని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ బిల్లుకు వ్యతిరేకంగా కొమరవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిద్దిపేట సిటిజన్ క్లబ్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహం సమీపంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కొమరవెల్లి మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహదేవుని శ్రీనివాస్ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి నేత ృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ నిరసనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు శీను, ముస్తల నూతన సర్పంచ్ జంగని రవి, పురాయి నవీన్, జంగని మల్లేశం తదితరులు పాల్గొని, కేంద్ర ప్రభుత్వ నిర?యాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎంజీఎన్ఆర్ఈజీఏ పథకం కోట్లాది పేదల జీవనాధారమని, దాన్ని రద్దు చేయడం ప్రజా వ్యతిరేక చర్యగా మారుతుందని వారు హెచ్చరించారు.మహాత్మా గాంధీ పేరుతో అమలవుతున్న ఈ పథకాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్ని మరింత ఉధ ృతం చేస్తామని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని నాయకులు స్పష్టం చేశారు.

## మంథని కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్...



మంథనిరూరల్, **ఆకాంక్ష డిసెంబర్ 21:** మంథని కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వి.భవానీ పాల్గొని మాట్లాడుతూ, లోక్ అదాలత్ ద్వారా పలు కేసులు రాజీ మార్గంలో పరిష్కారమైతే కోర్టులపై భారం గణనీయంగా తగ్గుతుందని అన్నారు.చిన్నపాటి నేరాలు, క్షణికావేశంలో జరిగిన కేసులు లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం పొందడంతో పాటు జరిమానాలు, రాజీ ఒప్పందాల ద్వారా న్యాయ పరమైన ముగింపు లభిస్తుందని తెలిపారు.సివిల్ కేసుల విషయంలో ఇరుపక్షాలు పరస్పర రాజీకి వచ్చిన సందర్భంలో కోర్టు ఫీజులు పూర్తిగా తిరిగి ఇవ్వబడతాయని ఆమె పేర్కొన్నారు.దీని వల్ల ప్రజలకు ఆర్థికంగా కూడా ప్రయోజనం కలుగుతుందని, న్యాయవ్యవస్థపై విశ్వాసం మరింత పెరుగుతుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఏ.సుధారాణి, ఎపిపి సందీప్ రెడ్డి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.రఘోతం రెడ్డి పాల్గొన్నారు. లోక్ అదాలత్ సభ్యులు కటుకం శ్రీనివాస్, డి.విజయ్ కుమార్, కనుకుంట్ల స్వామి, న్యాయవాదులు శశిభూషణ్ కాచె, కె.వ్యాస్ కుమార్, సిరివెన్నెల పాల్గొని తమ సూచనలు అందించారు.అలాగే గోదావరిఖని 2వ పట్టణ సీఐ ప్రసాద్ రావు, మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ ఎస్ఐలు దేగ రమేష్, రవికుమార్, శ్రీనివాస్, ప్రసాద్, వివిధ బ్యాంకుల అధికారులు, కేసు దారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.లోక్ అదాలత్ ద్వారా వేగవంతమైన న్యాయం అందడంతో పాటు ప్రజల మధ్య పరస్పర అవగాహన పెరుగుతుందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు

## డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

### విరిసిన స్నేహబంధం గురువుల సన్నిధిలో జ్ఞాపకాల పునర్మిళితం..




నాగర్‌కర్నూల్. **ఆకాంక్ష డిసెంబర్ 21:** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం పాలెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల 1992--1995 బ్యాచ్‌కు చెందిన ఎంపీసీ, బిజెడ్‌సి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం హైదరాబాద్‌లోని స్వాగత్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఎన్నేళ్ల విరామం తర్వాత కలుసుకున్న సహచరులు, గురువుల సాన్నిధ్యంలో పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ స్నేహబంధాన్ని మరింత బలపర్చుకున్నారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను ఆహ్వానించి డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. పూలు చల్లుతూ వేదిక వద్దకు తీసుకువచ్చి జ్యోతి ప్రజ్వలన, వందేమాతరం ఆలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా గణిత గురువు గోపాలక ృష?, డిగ్రీ కళాశాలల జాయింట్ డైరెక్టర్ బాల భాస్కర్ పాల్గొని ప్రసంగించారు. గురువులకు పూలమాలలు, శాలువాలతో ఘన సన్మానం చేసి పూర్వ విద్యార్థులు పాదాభివందనం చేశారు.అప్పట్లో కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్‌గా సేవలందించిన బాల భాస్కర్ ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో డిగ్రీ కళాశాలల జాయింట్ డైరెక్టర్‌గా ఉన్నత పదవిలో కొనసాగుతున్న విషయం ఈ సమ్మేళనానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయన మాట్లాడుతూ ఉన్నత విలువలతో సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని, నేర్చుకోవాలనే తపనతో నిరంతరం క ృషి చేయాలని సూచించారు. ఇతర అధ్యాపకులు కూడా తమ అనుభవాలు, సందేశాలను విద్యార్థులతో పంచుకున్నారు. మిత్రబ ృందాల ఆటపాటలు, న ృత్యాలు, కథలు, పొడుపు కథలు, అంత్యాక్షరి వంటి కార్యక్రమాలతో సమ్మేళనం ఉత్సాహంగా సాగింది. ఒకప్పుడు క్లాస్‌రూమ్‌లలో జరిగిన సంఘటనలను గుర్తుచేసుకుంటూ అందరూ మరోసారి విద్యార్థుల్లా మారిపోయారు. గతస్మ ృతుల్లో తేలియాడుతూ ఆనంద డోలికల్లో రోజంతా గడిపారు.ఈసందర్భంగా కళాశాల కీర్తిని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లిన గణిత మాస్టర్ గోపాలక ృష?, జాయింట్ డైరెక్టర్ బాల భాస్కర్‌తో పాటు వీరజీరావు భోంస్లే, ప్రభాకర్ రావు, వెంకటరమణ, చందోజీరావు, ఆలిం, విజయ్ గౌడ్, ఆంజనేయులు, భాను ప్రకాష్, రవీందర్ రెడ్డి తదితరులను ఘనంగా సన్మానించారు.రాజిరెడ్డి, వనజలు తమ మాటతీరుతో కార్యక్రమాన్ని మరింత ఆకట్టుకున్నారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఆర్గనైజర్ రమేష్, శ్రావణ్ కుమార్, వనజ, పద్మజ, రాజశేఖర్, వీరేశం, రాజిరెడ్డి, వెంకటేష్, శ్రీనివాసులు, యుగంధర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఈ నెల 31 వరకు గొర్రెలు మేకలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమం...



నాగర్‌కర్నూల్.**ఆకాంక్ష డిసెంబర్ 21:** నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణకు ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 22 నుంచి 31వరకు నిర్వహిస్తున్నట్లు పశువర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ జ్ఞానశేఖర్ తెలిపారు. పశు సంపద ఆరోగ్య పరిరక్షణలో భాగంగా చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని జిల్లాలోని గొర్రెల కాపరులు, మేకల పెంపకదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.నట్టల వల్ల గొర్రెలు, మేకల ఆరోగ్యం దెబ్బతిని ఉత్పాదకత తగ్గే ప్రమాదం ఉన్నందున ముందస్తు నివారణ అత్యంత అవసరమని డాక్టర్ జ్ఞానశేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నట్టల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడంతో పాటు పశు సంపద వ ృద్ధికి తోడ్పాటు అందుతుందని అన్నారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ పశువైద్యశాలలు, సబ్ సెంటర్లలో ఉచితంగా నట్టల నివారణ మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రతి గ్రామంలో పశు పోషకులకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించి, మందుల పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత పశువైద్యులకు ఆయన సూచించారు.గొర్రెల కాపరులు, మేకల పెంపకదారులు తమ పశువులను సమీపంలోని పశువైద్యశాలలకు తీసుకువెళ్లి ఉచితంగా నట్టల నివారణ మందులు వేయించుకోవాలని జిల్లా పశువర్ధక శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ అవకాశాన్ని విస్మరించకుండా జిల్లాలోని ప్రతి పశు పోషకుడు వినియోగించు కోవాలని అధికారులు కోరుతున్నారు.

## అక్రమంగా కూల్చివేసిన కాంగ్రెస్ గుండాలపై చర్యలు తీసుకోవాలి...

అభివ ృద్ధి పేరుతో రౌడీయిజం...

రామగుండంలో చేతకాని పాలనపై మండిపాటు...

కూల్చివేతల దౌర్జన్యానికి వ్యతిరేకంగా ప్రజలు చైతన్యవంతులు కావాలి...

బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి డిమాండ్...



గోదావరిఖని,**ఆకాంక్ష డిసెంబర్ 21:** రామగుండం పట్టణంలో అభివ ృద్ధి పేరుతో జరుగుతున్న అక్రమ కూల్చివేతలు ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నాయని, ఈ దౌర్జన్య పాలనకు తక్షణమే అడ్డుకట్ట వేయాలని రామగుండం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి డిమాండ్ చేశారు. అక్రమంగా కూల్చివేతలకు పాల్పడిన కాంగ్రెస్ గుండాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, బాధితులను బెదిరింపులకు గురి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.రామగుండంలో కూల్చివేతల సందర్భంగా బాధితులను భయపెట్టి, ఫోన్ ద్వారా బెదిరింపులకు పాల్పడిన ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని సంధ్యారాణి పేర్కొన్నారు. అసలు ఎవరి ఆదేశాలతో బాధితులకు ఫోన్‌లో మాట్లాడించారో, ఆ ఫోన్‌లో మాట్లాడిన అజ్ఞాత వ్యక్తి ఎవరో, కూల్చివేయమని చెప్పిన నాయకుడికి ఎవరు అధికారం ఇచ్చారో కాంగ్రెస్ నాయకులు దమ్ముంటే బహిరంగంగా వెల్లడించాలని ఆమె సవాల్ విసిరారు. అధికార దుర్వినియోగంతో ప్రజల ఆస్తులను నాశనం చేస్తూ,ప్రశ్నించే గొంతులను అణిచివేసే ప్రయత్నాలు సాగుతున్నాయని ఆమె ఆరోపించారు. రామగుండంలో చేతకాని పాలన కొనసాగుతోందని, కూల్చివేతల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడీయిజానికి పాల్పడుతున్నారని సంధ్యారాణి మండిపడ్డారు.నిబంధనలు, చట్టాలు పక్కనపెట్టి రాజకీయ అహంకారంతో కూల్చివేతలు చేపట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆమె వ్యాఖ్యానించారు. బాధితులకు ముందస్తు నోటీసులు, ప్రత్యామ్నాయాలు లేకుండా కూల్చివేతలు చేయడం అమానుషమని అన్నారు. అక్రమంగా కూల్చివేతలకు గురైన సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి న్యాయం జరగాలని సంధ్యారాణి డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి బీజేపీ పార్టీ తరపున పూర్తిస్థాయి అండగా నిలుస్తామని, న్యాయం జరగకపోతే ఆందోళన కార్యక్రమాలకు కూడా సిద్ధమవుతామని ఆమె హెచ్చరించారు. ప్రజల హక్కుల కోసం బిజెపి పార్టీ తరపున పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రామగుండంలో జరుగుతున్న కూల్చివేతల పరిణామాలను ప్రజలు గమనించాలని, దౌర్జన్య పాలనకు వ్యతిరేకంగా చైతన్యవంతం కావాలని సంధ్యారాణి పిలుపు నిచ్చారు. అక్రమ విధానాలను అడ్డుకుని చట్టబద్ధ పాలనను నిలబెట్టేందుకు ప్రజలు ఒక్కటై నిలవాలని ఆమె కోరారు. ప్రజల ఆస్తులు, జీవనాధారాలను కాపాడే వరకూ బీజేపీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

## మంత్రి శ్రీధర్ బాబు చిత్ర పటానికి పాలాభిషేకం...



మంథని,**ఆకాంక్ష డిసెంబర్ 21:** మంథని మల్హర్ మధ్య మానేరు నదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి అలాగే అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి రూ.203 కోట్ల నిధులు మంజూరు కావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మంథని మండలంలోని వెంకటాపూర్, మల్లారం, ఆరెంద గ్రామాల ప్రజలు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి క ృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్ మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివ ృద్ధి చేసి అగ్రగామిగా నిలుపుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. మంథని మండలంలోని ఆరెంద మీదుగా దామెరకుంట వరకు 1.120 మీటర్ల పొడవు, 13 మీటర్ల వెడల్పుతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి, అలాగే ఆరెంద, మల్లారం, వెంకటాపూర్ నుంచి బ్రిడ్జి వరకు, అదేవిధంగా దామెరకుంట రోడ్డు వరకు 9.530 మీటర్ల వెడల్పుతో అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి శాఖ ద్వారా రూ.203 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో పెద్దపల్లి జిల్లాలోని ప్రజలు మానేరు నది దాటి ఇతర జిల్లాలకు సులభంగా ప్రయాణించేందుకు అవకాశం కలుగుతుందని, ముఖ్యంగా మారుమూల ప్రాంతాల అభివ ృద్ధికి ఈ ప్రాజెక్టు కీలకంగా మారుతుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మారుమూల ప్రాంతాల అభివ ృద్ధి సంకల్పంతో ముందుకు సాగుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల నూతన సర్పంచులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నా

## బెల్లంపల్లి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శిగా దాగం మల్లేష్ ఎన్నిక...




మంచిర్యాల,**ఆకాంక్ష డిసెంబర్ 21:** బెల్లంపల్లి పట్టణంలోని గంగారం విజ్ఞాన్ భవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) బెల్లంపల్లి నియోజకవర్గ కమిటీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకోగా, దాగం మల్లేష్‌ను ఏకగ్రీవంగా బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శిగా ఎంపిక చేశారు. ఈ సమావేశానికి భారత కమ్యూనిస్టు పార్టీ కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకట్ స్వామి, రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూరి?మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మిట్టపల్లి వెంకట్ స్వామి,రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూరి?మలు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మహాత్మా గాంధీ పేరును దేశ చరిత్ర నుంచి తొలగించే ప్రయత్నాలను భారతీయ జనతా పార్టీ భుజాన ఎత్తుకుందని తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోనూ, దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ కనిపించని బీజేపీ ఆర్ఎస్ఎస్ శక్తులు నేడు దేశభక్తి గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లేనని వ్యాఖ్యానించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ నియోజకవర్గ సమస్యలపై ద ృష్టి సారించి, సంఘటిత అసంఘటిత కార్మికులను ఏకం చేస్తూ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.నియోజకవర్గంలో సీపీఐకు పూర్వ వైభవం తీసుకురావాల్సిన బాధ్యత నూతన కమిటీపై ఉందని ఆమె అన్నారు.నూతన నియోజకవర్గ కార్యదర్శిగా ఎన్నికైన దాగం మల్లేష్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకత్వానికి, పట్టణ%--%మండల కమిటీలకు, ప్రజాసంఘాలు మరియు ట్రేడ్ యూనియన్ల నాయకత్వానికి హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్మిస్తూ పార్టీని పూర్వ వైభవంలోకి తీసుకురావడానికి శక్తివంచన లేకుండా క ృషి చేస్తానని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ శ్రేణులు పోటీలో నిలవనున్నాయని, అందుకు కార్యకర్తలు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, బీకేఎంయు జాతీయ సమితి సభ్యులు అక్కపెల్లి బాపు, తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్, వేమనపల్లి మండల కార్యదర్శి అందె పురుషోత్తం, జిల్లా సమితి సభ్యులు గుండ చంద్ర మాణిక్యం, డీఆర్ శ్రీధర్, మేకల రాజేశం, బొల్లం తిలక్ అంబేద్కర్, కొంకుల రాజేష్, శాలిగామ సంతోష్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు బొల్లం సోనీ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జాడిపోశం, శాంతి గని మైన్ ఫిట్ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్, సహాయ కార్యదర్శి మంతెన రమేష్, కాసిపేట మైన్ ఫిట్ కార్యదర్శి మినుగు లక్ష్మీనారాయణ, గిరిజన సమాఖ్య నాయకులు హనుమంతు, మండల సహాయ కార్యదర్శులు సర్వేశం, ప్రహ్లాద్, పట్టణ మండలాల కార్యవర్గ సభ్యులు, సమితి సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఈనెల 28న పాలెం సుబ్బయ్య

## శతజయంతి సంబరాల వేడుక...




నాగర్ కర్నూల్ ,**ఆకాంక్ష డిసెంబర్ 21:** నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో ఈనెల 28న ఆదివారం తోటపల్లి సుబ్రహ్మణ్యం ఉన్నత పాఠశాలలో కారణజన్ముడు తోటపల్లి సుబ్రహ్మణ్య శర్మ శతజయంతి సంబరాలు పాలెం పాఠశాల పూర్వ విద్యార్థుల 62వ వార్షిక వేడుకలు నిర్వహిస్తున్నట్లు సభ్యులు మోహన్ బాబు, గాడి సురేందర్ ,పి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థుల సన్నాహక సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులకు మరియు పలు పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయన్నట్లు వారు తెలిపారు. సుబ్బయ్య శతజయంతి సంబరాలు మరియు వార్షిక వేడుకలలో ఈ ప్రాంత పూర్వ విద్యార్థులందరూ కుటుంబ సమేతంగా హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్, రాధాకృష?, కిషన్ రావు, రామన్ గౌడ్, పృథ్వీ, శివుడు, వెంకటేష్, రవీందర్ రెడ్డి, కృష?, జకిర్, జగన్ ,రామక్రిష?,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### కొమురవెల్లి మండలం తపాస్‌పల్లి

## గ్రామంలో రైతు నర్సింహులుపై దాడి...

### ఐకేపీ సెంటర్ నిర్వాహకుడి భర్తపై ఆరోపణలు...



కొమురవెల్లి, **ఆకాంక్ష డిసెంబర్ 21:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం తపాస్‌పల్లి గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామానికి చెందిన లకడబోయిన నర్సింహులు అనే రైతుపై దాడి జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ దాడికి ఐకేపీ సెంటర్‌ను నిర్వహిస్తున్న సీఏ చైతన్య భర్త రుద్రారం నర్సింహులు కారణమని బాధితుడు మరియు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.వివరాల్లోకి వెళ్తే.. గత కొద్ది రోజుల క్రితం తపాస్‌పల్లి గ్రామంలోని ఐకేపీ సెంటర్‌లో రైతులను మోసం చేస్తున్నారన్న ఆరోపణలపై రైతులు మరియు గ్రామస్థులు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ నేపథ్యంలో ఐకేపీ సెంటర్ నిర్వహణలో అక్రమాలు జరుగుతున్నాయంటూ లకడబోయిన నర్సింహులు సంబంధిత అధికారులకు ఆర్టీఏ (సమాచార హక్కు చట్టం) కింద దరఖాస్తు చేసినట్లు సమాచారం. ఈ చర్యతో ఆగ్రహం చెందిన ఐకేపీ సెంటర్ నిర్వాహక వర్గం కక్షపూరితంగా వ్యవహరించిందని బాధితుడు ఆరోపిస్తున్నారు.మాపై ఆర్టీఏ చట్టం కడతావా?" అంటూ బెదిరింపులకు పాల్పడిన అనంతరం అదును చూసి సమయం దొరకగానే తనపై దాడి చేశారని లకడబోయిన నర్సింహులు వాపోయారు. ఐకేపీ సెంటర్ నిర్వహిస్తున్న సీఏ చైతన్య గారి భర్త రుద్రారం నర్సింహులు తనపై భౌతిక దాడికి పాల్పడ్డారని ఆయన స్పష్టం చేశారు. ఈ దాడిలో తనకు గాయాలు కాగా, ప్రాణభయం కలిగిందని ఆయన తెలిపారు.ఈ ఘటనపై గ్రామంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. రైతుల హక్కుల కోసం ప్రశ్నించిన వ్యక్తిపైనే దాడి జరగడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మచ్చగా మారుతుందని గ్రామ పెద్దలు, రైతు సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. ఐకేపీ సెంటర్లలో జరుగుతున్న అక్రమాలపై ప్రశ్నించే వారిని భయపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.దాడికి పాల్పడ్డ వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితుడికి న్యాయం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి నిజానిజాలు వెలికి తీయాలని కోరుతున్నారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఈ ఘటనపై చర్చ జరుగుతుండగా, అధికారుల స్పందనపై అందరి దృష్టి కేంద్రీకృతమైంది.

## సోమవారం ప్రజావాణి రద్దు...

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...



రాజన్న సిరిసిల్ల,**ఆకాంక్ష డిసెంబర్ 21:** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండో సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025 లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు ఈ నెల 22వ తేదీన సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నందున అధికార యంత్రాంగం ఆయా పనులలో నిమగ్నమై ఉంటారని పేర్కొన్నారు. ఈ కారణంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని తెలిపారు.

### దొంగతనాలు చేసి విల్లాలు

## కట్టినట్లు కాదుకష్టపడి ఇల్లు కట్టాలి...

16 నెలలుగా కూల్చివేతలు తప్ప అభివృద్ధి కనిపించడం లేదు...

రామగుండం సర్వనాశనానికే కోరుకుంటున్నారా...

కుటుంబాలు రోడ్లమీద పడిన కన్నీటి గాదలు మీకు కనిపించడం లేదా...

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కౌశికహరి ధ్వజం..




గోదావరిఖని,**ఆకాంక్ష డిసెంబర్ 21 :** దొంగతనాలు చేసి విల్లాలు కట్టుకొని విలాసవంతమైన జీవితాన్ని అనుభవించడం కాదు. కష్టపడి పనిచేసి ఇల్లు కట్టి చూపించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కౌశికహరి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఉన్న సిరిశెట్టి మల్లేష్ దుకాణ సముదాయాన్ని కూల్చివేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 16 నెలలుగా రామగుండం నియోజకవర్గంలో కూల్చివేతలు తప్ప ఇటువంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు.ఎక్కడ చూసిన కూల్చివేతలతో ప్రజలు రోడ్డు మీద పడే పరిస్థితిలో వచ్చాయని వారి కన్నీటి బాధలు మీకు కనిపించడం లేదా అని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ను ప్రశ్నించారు. ఇంకెంతకాలం గెలిపించిన ప్రజలను బాధ పెడతావనీ విమర్శించారు. రామగుండం ప్రజలు గెలిపిస్తే వారి సర్వ నాశనాన్ని కోరుకుంటావని ఘాటుగా విమర్శించారు.నగర అభివృద్ధి, సుందరీకరణ, రోడ్ల ఆక్రమణ పేరుతో చిరు వ్యాపారులను రోడ్డున పడేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం వారికి ప్రత్యామ్నాయంగా మరో ప్రాంతం కేటాయించాలని డిమాండ్ చేశారు. నిర్మాణాలకు సంబంధించి అన్ని రకాల అనుమతులు ఉన్నప్పటికీ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా వ్యాపార సంస్థలను కూల్చి వేయడం సరైన విధానం కాదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారులకు శాశ్వత నిర్మాణాలు ఏర్పాటు చేయాలని నాయకులు పేర్కొన్నారు.

### హిందువులపై దాడులకు నిరసనగా

## మతోన్మాదుల దిష్టిబొమ్మ దహనం....



పెద్దపల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 21 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తా వద్ద భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పట్టణ మరియు మండల శాఖల ఆధ్వర్యంలో బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దాడులకు నిరసనగా మతోన్మాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. భారతదేశంలో ఉన్న హిందువులంతా ఏకమై మతోన్మాద శక్తులకు గట్టి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. హిందువులపై దాడులు కొనసాగితే వాటిని సహించేది లేదని, అవసరమైతే తరిమికొడతామని హెచ్చరించారు. భారతీయుల ఐక్యతను ఎవ్వరూ తక్కువ అంచనా వేయరాదని ఆయన వ్యాఖ్యానించారు.ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు, కావేటి రాజగోపాల్, రాజమహంత కృష్ణ, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్ పాల్గొన్నారు. అలాగే పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు గుడ్ల సతీష్, మామిడి ఉమేష్, పడాల శ్రీధర్, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి కుమార్, పిట్ట వినయ్, కోశాధికారి గదాసి సతీష్, కార్యదర్శులు పోగుల రాజు, భూతగడ్డ రాజ్ కుమార్, ముంజ రాజేంద్రప్రసాద్, బొడ్డుపల్లి సంపత్, కుక్క వంశీ, మధుకర్, భగవత్, పూదరి హరీష్, కుక్క అంజి, జపతి శ్రీను, అరుణ్ షిండే, శివ సాయి, సతీష్, వినోద్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు. నిరసన సందర్భంగా నాయకులు మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ప్రపంచవ్యాప్తంగా హిందువుల భద్రతకు హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం శాంతియుతంగా కొనసాగగా, పోలీసులు పరిస్థితిని పర్యవేక్షించారు.

### కన్నాల గ్రామ నూతన

## పాలక వర్గానికి ఘన సన్మానం...




పెద్దపల్లి, **ఆకాంక్ష డిసెంబర్ 21 :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలో నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి దిశగా నూతన పాలకవర్గం కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మల్కా రామస్వామి, ఉప సర్పంచ్ చాంద్ పాషా, వార్డు సభ్యులు కుడికాల సురేష్, సిరిపురం తులసమ్మ, భీమనపల్లి మహేశ్వరి తదితరులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా గౌరవించారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని సంఘం ప్రతినిధులు సూచించారు.పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు అరకాల సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా ఐక్యతతో గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నూతన ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో భీమనపెల్లి పృధ్వీరాజ్, తాటిపాముల రమేష్, చింతకింది భాస్కర్, బూర్ల శంకరయ్య, బూర్ల మల్లేశం, బూర్ల తిరుపతి,తన్నీరు తిరుపతి, దాసరి రాయమల్లు,తాటిపాముల మల్లేశం, తాటిపాముల కిషన్, సిరిపురం శ్రీధర్, చింతకింది కనుకయ్య, బూర్ల లక్ష్మీనారాయణ, భీమనపల్లి రామచందర్, చింతకింది ప్రసాద్, చింతకింది అంజయ్య, గుండేటి మహిసయ్య తదితర సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ వార్డు సభ్యులకు మాజీ ఎమ్మెల్యే

## దాసరి మనోహర్ రెడ్డి అభినందనలు...



పెద్దపల్లి **ఆకాంక్ష డిసెంబర్ 21 :** మండలంలోని ముత్తారం గ్రామానికి నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ వార్డు సభ్యులను మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి నివాసాన్ని మర్యాదపూర్వకంగా సందర్శించారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి నూతన వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించి, ప్రజల ఆశలు నెరవేర్చేలా నిబద్ధతతో సేవలు అందించాలని సూచించారు.గ్రామ అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండాలని హితవు పలికారు. స్థానిక పాలనలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోరారు.నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతం దిశగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు వీరబోయిన శ్రీకాంత్, మధుకర్ రెడ్డి, అనిల్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి క్రాస్‌కంట్రీ పోటీలకు

## ట్రినిటీ సీబీఎస్‌ఈ విద్యార్థి ఎంపిక...



పెద్దపల్లి, **ఆకాంక్ష డిసెంబర్ 21 :** పెద్దపల్లి జిల్లా నంది మేడారంలో పెద్దపల్లి అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రాస్ కంట్రీ పోటీల్లో ట్రినిటీ సీబీఎస్‌ఈ పాఠశాల విద్యార్థి అద్భుత ప్రదర్శన కనబరిచాడు. అండర్16 బాలుర విభాగంలో నిర్వహించిన 2 కిలోమీటర్ల పరుగు పందెంలో ట్రినిటీ సీబీఎస్‌ఈ విద్యార్థి ఎ. రాజు కుమార్ తొలి స్థానం సాధించి ప్రతిభను చాటుకున్నాడు. ఈ విజయం ద్వారా ఈ నెల 2వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు ఎంపిక కావడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ దాసరి మమత ప్రశాంత్ రెడ్డి విద్యార్థి రాజు కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. క్రమశిక్షణ, నిరంతర సాధనతోనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలనే లక్ష్యంతో ట్రినిటీ విద్యా సంస్థలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు.అలాగే పాఠశాల ప్రిన్సిపల్ సబర్ ముఖర్జీ, వైస్ ప్రిన్సిపల్ రాహుల్ పర్మర్, పీటీలు అజయ్, మౌనికతో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించి, రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబర్చి సంస్థకు, జిల్లాకు గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థి విజయం పాఠశాలలో క్రీడా వాతావరణానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు

### అక్రమంగా కూల్చివేతకు పాల్పడిన

## దాసరి విజయ్ పై కేసు నమోదు...




గోదావరిఖని,**ఆకాంక్ష డిసెంబర్ 21 :** అక్రమంగా కూల్చివేతకు పాల్పడిన దాసరి విజయ్ అనే వ్యక్తిపై గోదావరిఖని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. వివరాల్లోకి వెళ్తే... పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని ఉన్న దుకాణానికి చెందిన సిరిశెట్టి మల్లేష్ అనే వ్యక్తిని బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి దుకాణ సముదాయాన్ని ప్రైవేట్ జెసిబిలతో కూల్చి వేయడంపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాసరి విజయ్ పై సెక్షన్ 329(3), 324(4), 351(2), బీఎన్ఎస్ కింద పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. ఎమ్మెల్యే పేరుతో బెదిరింపులకు గురి చేయడమే కాకుండా అన్ని అనుమతులతో గత 30 ఏళ్లుగా జీవన ఉపాధి పొందుతున్న దుకాణ సముదాయాన్ని కూల్చి వేసిన ఘటనపై బాధితులు, స్థానిక నాయకులు ప్రజలతో కలిసి కూల్చివేసినచోట నిరసన కార్యక్రమానికి దిగారు. దీంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాసరి విజయ్ పై పోలీస్ స్టేషన్ లో పలు సెక్షన్ల కింద కేసు నమోదు అయింది.

### నిర్మాత మండలి అధ్యక్షులుగా

## కొమ్మ కుమార్ యాదవ్ నియామకం...



గోదావరిఖని, **ఆకాంక్ష డిసెంబర్ 21 :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా శాఖ అధ్యక్షుడిగా కొమ్మ కుమార్ యాదవ్‌ను ఏకగ్రీవంగా నియమించారు.రాష్ట్ర స్థాయిలో షార్ట్ ఫిలిం నిర్మాతల సంక్షేమం, కళాకారుల ప్రోత్సాహం లక్ష్యంగా సంఘం చేపడుతున్న కార్యక్రమాలకు జిల్లా స్థాయిలో మరింత బలం చేకూర్చే దిశగా ఈ నియామకం కీలకంగా మారిందని సభ్యులు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కొమ్మ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న షార్ట్ ఫిలిం నిర్మాతలు,దర్శకులు,సాంకేతిక నిపుణులు, కళాకారులందరినీ ఒక్కతాటిపైకి తీసుకొచ్చి ఐక్యతను పెంపొందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. సమాజానికి మేలు చేసే సందేశాత్మక షార్ట్ ఫిలింల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా లోని ప్రతిభావంతమైన యువతకు సినిమా రంగంలో అవకాశాలు కల్పించేలా సంఘం ద్వారా కృషి చేస్తామని పేర్కొన్నారు. కళారంగం ద్వారా సామాజిక అవగాహన పెంపొందించడంతో పాటు స్థానిక ప్రతిభను రాష్ట్ర, జాతీయ స్థాయిలకు తీసుకెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మడి అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు కలర్ సత్తన్న, ప్రధాన కార్యదర్శి కనవేణి శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కనపర్తి శ్రీనివాస్, ట్రెజరర్ కాంతాల చిరంజీవి రెడ్డి పాల్గొని సంఘ కార్యకలాపాలపై ప్రసంగించారు. అలాగే కుమారస్వామి, గోవర్ధన్, వేముల అశోక్, చెలిమిల అంజన్న, గొట్టే మహేష్, మేకల శ్రీకాంత్, సంపత్ ఊదరి, బడికల గణేష్ తదితరులు హాజరై నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.పెద్దపెల్లి జిల్లాలో షార్ట్ ఫిలిం రంగాన్ని మరింత అభివృద్ధి చేయడంలో ఈ నియామకం దోహదపడుతుందని,కళాకారులు, నిర్మాతల మధ్య సమన్వయం పెరిగి సృజనాత్మక కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టబడతాయని సమావేశంలో పాల్గొన్న సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ధ్యానం ప్రపంచశాంతికి దీప స్తంభం

### ఉరుకుల పరుగుల జీవితంలో మనిషికి ప్రశాంతతను చేకూర్చే ఆయుధం ధ్యానం.



**ఆకాంక్ష డిసెంబర్ 21 :** ప్రపంచశాంతి అంతర్గత ప్రశాంతత మానసిక స్థిరత్వం కోసం ధ్యాన ప్రక్రియ దోహదపడుతుందని గుర్తించిన ఐక్యరాజ్యసమితి 2024 నుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న ప్రపంచ దేశాలలో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ప్రపంచ దేశాల్లో నిర్వహిస్తుంది. 2025 సం" ప్రపంచ ధ్యాన దినోత్సం థీమ్ అంతర్గత శాంతి ప్రపంచ సామరస్యం (ఇన్నర్ పీస్ గ్లోబల్ హార్మోని) ధ్యానం వలన అనేక ప్రయోజనాలు కలుగుతాయి శాంతి సుస్థిరత మానవ ప్రగతికి మనుగడకు ధ్యానం సాధనంగా ఉపకరిస్తుంది ధ్యానం యుద్ధాల నివారణ ధ్యానం ప్రపంచ దేశాల మధ్య సామరస్యం పెంచి యుద్ధాలు ప్రకృతి సంక్షోభాల నివారణలో బహుముఖ పాత్ర పోషిస్తుంది. ధ్యానం శాంతి ధ్యానం శాంతి కరుణ ఐక్యత పరోపకారం సహకారం సహనం%అ పెంచి పోషించడంలో శక్తివంతమైన సాధనం. ధ్యానం గొప్ప ఆయుధం సమాజంలో సామరస్యం సంఘీభావం సమతా మమత మానవ చైతన్యంకలిగించి స్థిరమైన ప్రపంచాన్ని నిర్మించడానికి ధ్యానంగొప్పఆయుధం. గుణాత్మక మార్పులు ధ్యానం మనిషి శారీరక మానసిక ఆరోగ్యంలో గుణాత్మక మార్పులు తెస్తుంది. ఆధునిక ప్రపంచ సవాళ్లకు పరిష్కారం ధ్యానం శాంతి సామరస్యం ఆత్మను పరిపోషిస్తుంది . మనసుకు ప్రశాంతతను చేకూరుస్తుంది.ఆధునిక ప్రపంచ సవాళ్లకు పరిష్కారం చూపిస్తుంది. ధ్యానం బిసవాళ్లకు పరిష్కారం ధ్యానం మానసిక ఒత్తిడి హింసను తగ్గిస్తుంది. సంఘర్షణలకు పరిష్కారం చూపిస్తుంది. సమాజంలో క్షీణిస్తున్న మానవీయ విలువలు విశ్వాసం పరస్పర సంబంధాలను మెరుగు పరుస్తుంది. ఆధునిక సాంకేతిక 'సామాజిక సమస్యలకు పరిష్కారం చూపుతుంది. ధ్యానం మనసుకు స్పష్టత భావావేశాల నియంత్రణ జరిగి ధ్యానంతో ఆటుపోట్లను తట్టుకునేశక్తిపెరుగుతుంది ధ్యానం బిమందు సామాజిక సామరస్యం ఆత్రుత ఆందోళనకు ధ్యానము దివ్య ఔషధం. మెరుగైన మానసిక ఆరోగ్య జీవనశైలి ఏర్పడుతుంది. ధ్యానంతో సానుకూల మానసిక స్థితి ఆరోగ్యకరమైన నిద్రశక్తినిపెంచుతుంది. చిత్తవైకల్యం తగ్గిస్తుంది. ధ్యానం ఆధునిక ప్రపంచ సవాలను పరిష్కరించే ఆయుధం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలల్లో కళాశాలల్లో ధ్యానం ను పాఠ్యాంశంగా చేర్చి యువతలో మనో నిబ్బరం ఆత్మస్థైర్యాన్ని పెంచి పోషించే విద్య ప్రణాళికలు అమలు చెయ్యాలి. ధ్యానంతో హింసా రహిత సమాజ నిర్మాణంలో స్వచ్ఛంధ సంస్థలు మహిళా సంఘాలు మీడియా క్రియా శీలక ? పాత్ర పోషించాలి. (ప్రపంచ ధ్యాన వారోత్సవాల సందర్భంగా రాసిన ఆర్టికల్) నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం కరీంనగర్9440245771

## బాలికల భవిష్యత్తుకు వెలుగు రేఖ...

### కౌటాల కేజీబీవీలో ఎస్ఓ దుర్గం పవిత్ర ఆదర్శ సేవలు....



కొమురం భీమ్, **ఆకాంక్ష డిసెంబర్ 21 :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) బాలికల విద్యలో ఆదర్శంగా నిలుస్తూ జిల్లాకే మార్గదర్శకంగా ముందుకు సాగుతోంది. గ్రామీణ,వెనుకబడిన కుటుంబాలకు చెందిన బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు భద్రత క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని అందిస్తూ ఈ విద్యాలయం ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. ఈ విజయాల వెనుక స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న దుర్గం పవిత్ర అంకితభావంతో చేసిన సేవలు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి.బాలికల విద్యే సమాజ భవిష్యత్తు అనే భావనను కేవలం మాటల్లోనే కాకుండా ఆచరణలో చూపిస్తూ ఎస్ఓ దుర్గం పవిత్ర విద్యార్థినులను సమగ్రంగా తీర్చిదిద్దుతున్నారు. చదువు మాత్రమే కాదు, జీవిత నైపుణ్యాలు, స్వీయ రక్షణ, ఆరోగ్య అవగాహన, పరిశుభ్రత, సామాజిక బాధ్యత వంటి అంశాల్లోనూ బాలికలు ముందుకు రావాలనే లక్ష్యంతో ఆమె ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. విద్యార్థినులతో నిత్యం సంభాషిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం, మానసిక ధైర్యం నింపడం, చదువుపై ఆసక్తి పెంపొందించడం ఆమె ప్రత్యేకతగా నిలుస్తోంది.విద్యాలయంలో క్రమశిక్షణ, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ తల్లిదండ్రులకు పూర్తి నమ్మకం కలిగించే వాతావరణాన్ని దుర్గం పవిత్ర రూపొందించారు. బాలికలు సురక్షితంగా, స్వేచ్ఛగా చదువుకునేలా అన్ని ఏర్పాట్లు చేసి, విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే దిశగా చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగ పోటీలు, చిత్రలేఖనం, వంట వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ బాలికలలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తున్నారు.మేము చేయగలము అనే ఆత్మవిశ్వాసాన్ని బాలికల్లో నాటుతూ, నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా మార్గనిర్దేశం చేయడం ద్వారా భవిష్యత్తుకు సిద్ధం చేస్తున్నారు. బాలిక చదువుకుంటే ఒక కుటుంబమే కాదు, ఒక సమాజమే మారుతుందనే భావనను ఆచరణలో చూపిస్తూ ఆమె చేస్తున్న కృషి ప్రశంసనీయం.ఎస్ఓ దుర్గం పవిత్ర సేవలపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలను సురక్షితంగా, బాధ్యతతో తీర్చిదిద్దుతున్నారని, కౌటాల మండలానికి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం గర్వకారణంగా మారిందని కొనియాడుతున్నారు. బాలికల కలలకు బాటలు వేస్తూ ముందుకు సాగుతున్న కౌటాల కేజీబీవీ, బాలికల విద్యకు నేడు ఆదర్శంగా నిలుస్తుండగా ఈ ప్రయాణంలో ఎస్ఓ దుర్గం పవిత్ర సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# పాదాలను గోరువెచ్చని ఉప్పు నీటిలో ఉంచితే ఈ వ్యాధులు నయం.!



గోరువెచ్చని నీటిలో పాదాలను ఉంచడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఆ ప్రయోజనాలు ఏంటో తెలుసుకుందాం... పాదాలను గోరువెచ్చని ఉప్పు నీటిలో ఉంచితే ఈ వ్యాధులు నయం.! గోరువెచ్చని నీటిలో పాదాలను ఉంచడం వల్ల పాదాల నొప్పి నుండి ఉపశమనం లభిస్తుందని మన పెద్దలు అంటుంటారు. అయితే, ఇలా చేయడం వల్ల శరీరానికి విశ్రాంతి లభించడమే కాకుండా, రోజంతా అలసట నుండి కూడా ఉపశమనం లభిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గోరువెచ్చని నీటిలో పాదాలను ఉంచడం వల్ల ఇంకా ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.. నిపుణుల ప్రకారం.. పాదాలను గోరువెచ్చని నీటిలో ఉంచడం వల్ల శరీర ఉష్ణోగ్రత కొద్దిగా పెరుగుతుంది, ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది, గుండె ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. ఇది కాళ్ళలోని సిరల్లో ఉద్రిక్తత, నొప్పిని తగ్గిస్తుంది. ఎక్కువసేపు నిలబడి పని చేసే వారికి ఇది చికిత్స లాగా పనిచేస్తుందని, ఆర్థరైటిస్‌తో బాధపడేవారికి ప్రత్యేకంగా సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఉప్పు కలపడం వల్ల గోరువెచ్చని నీటి ప్రభావం పెరుగుతుంది. ఉప్పులోని మెగ్నీషియం, ఇతర ఖనిజాలు చర్మాన్ని ఉపశమనం చేస్తాయి. శరీరం నుండి హానికరమైన రసాయనాలు, వ్యర్థాలను తొలగిస్తాయి. ముఖ్యంగా పాదాలు దుర్వాసన లేదా వాపుగా ఉంటే, ఉప్పు నీరు దీనిని తగ్గించడంలో సహాయపడుతుంది. జ్వరంతో బాధపడేవారు కూడా ఇలా చేయడం జ్వరం నుండి ఉపశమనం పొందుతారని నిపుణులు అంటున్నారు. బాగా నిద్రపోతారు నిద్రలేమితో బాధపడేవారు పడుకునే 90 నిమిషాల ముందు పాదాలను గోరువెచ్చని నీటిలో ఉంచడం వల్ల శరీరం చల్లబడుతుంది. చర్మం వెచ్చగా ఉంటుంది. గోరువెచ్చని నీటిలో పాదాలను ఉంచడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. మెదడులో రక్త ప్రసరణ మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా పాదాలను గోరువెచ్చని నీటిలో ఉంచడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని సూచిస్తున్నారు. ఇందులోని సమాచారం ఆరోగ్య నిపుణుల ఆధారంగా మీకు అందించడం జరుగుతుంది. కేవలం మీ అవగాహన కోసమే.. ఆంధ్రజ్యోతి దీనిని ధృవీకరించలేదు

# డయాబెటిస్ పేషంట్స్ ప్రతిరోజూ ఈ 3 పనులు చేయాలి..




ఆయుర్వేదం ప్రకారం .. ఆహారం, ఔషధం, జీవనశైలి.. డయాబెటిస్‌ను కంట్రోల్ చేయడానికి సహాయపడతాయి. ఈ మూడు అంశాల ఆధారంగా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చని నిపుణులు అంటున్నారు. ఆయుర్వేదం ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలను అందించడమే కాకుండా, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో కూడా వివరిస్తుంది. ఆయుర్వేదం ప్రకారం .. ఆహారం, ఔషధం, జీవనశైలి.. డయాబెటిస్‌ను కంట్రోల్ చేయడానికి సహాయపడతాయి. ఈ మూడు అంశాల ఆధారంగా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చని నిపుణులు అంటున్నారు. ఏం తినాలి? బార్లీ, గోధుమ, బ్రౌన్ రైస్, మిల్లెట్, జొన్న వంటి తృణధాన్యాలు, చిరు ధాన్యాలను మీ ఆహారంలో చేర్చుకోవడం ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఇవి నిరంతర శక్తిని అందిస్తాయని వారు అంటున్నారు. అదనంగా.. కాకరకాయ, వేప, తులసి, ఆమ్లా, మెంతులు, నల్ల మిరియాలు, అల్లం వంటి చేదు, ఘాటైన ఆహారాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడతాయని చెబుతారు. మూలికలుజి ఆయుర్వేదం మధుమేహాన్ని నియంత్రించడానికి అనేక మూలికలు, చికిత్సలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మెంతులు, వేప, పసుపు, ఉసిరి, గుమ్మడికాయ, దాల్చిన చెక్క వంటి మూలికలు రోగనిరోధక శక్తిని పెంచడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి సహాయపడతాయి. జీవనశైలిజి వ్యాయామం జీవనశైలిలో మార్పుల ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. యోగా, నడక, జాగింగ్, ఈత వంటి వ్యాయామాలు క్రమం తప్పకుండా చేయడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుందని, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. నిద్రజి నిద్ర లేకపోవడం వల్ల ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుందని, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుందని నిపుణులు అంటున్నారు. అందువల్ల, ప్రతిరోజూ కనీసం ఏడు నుండి ఎనిమిది గంటలు విశ్రాంతి తీసుకోవాలి సిఫార్సు చేస్తున్నారు. వీటికి దూరంగా ఉండండి తాజాగా వండిన, వేడి ఆహారాన్ని సమయానికి తినడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. కొవ్వు పదార్థాలు, వేయించిన ఆహారాలు, చల్లని ఆహారాలు, పాలు, పాల ఉత్పత్తులు, స్వీట్లు, బంగాళాదుంపలు, పప్పుధాన్యాలు, శుద్ధి చేసిన పిండితో తయారు చేసిన ఉత్పత్తులను తినకూడదని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఇందులోని సమాచారం ఆరోగ్య నిపుణుల ఆధారంగా మీకు అందించడం జరుగుతుంది. కేవలం మీ అవగాహన కోసమే.. ఆంధ్రజ్యోతి దీనిని ధృవీకరించలేదు

# చలి కాలంలో ఆరోగ్యానికి రక్షణ కవచం.. "క్యారెట్ జ్యూస్"



చలి ప్రారంభమయ్యాక శరీర రక్షణ వ్యవస్థ కాస్త బలహీనపడుతుంది. జలుబు, దగ్గు, ఇన్‌ఫెక్షన్లు ఎక్కువయ్యే ఈ సమయంలో, మార్కెట్-లో సులభంగా లభించే క్యారెట్ ఆరోగ్యాన్ని కాపాడే సహజ ఔషధంగా నిలుస్తుంది. ముఖ్యంగా క్యారెట్ జ్యూస్, చలిలో శరీరానికి రక్షణ కవచంగా పనిచేస్తుంది. ప్రతి రోజూ ఒక గ్లాసు క్యారెట్ జ్యూస్ తీసుకుంటే శరీరానికి అందించాల్సిన విటమిన్లను, యాంటీఆక్సిడెంట్లలను పుష్కలంగా అందిస్తుంది. విటమిన్..కంటి ఆరోగ్యం మెరుగు చలిలో పొడి గాలుల వల్ల కళ్లలో చికాకు, నీరు కారడం, డ్రైనెస్ సమస్యలు రావడం సహజం. క్యారెట్‌లో ఉండే బీటా-కెరోటిన్, విటమిన్ కళ్లను రక్షించి, రాత్రిపూట చూపును మెరుగుపరుస్తుంది. ప్రతిరోజూ ఒక గ్లాస్ క్యారెట్ జ్యూస్ తాగితే కంటి ఆరోగ్యం బాగుంటుందని వైద్యులు సూచిస్తున్నారు. రోగనిరోధక శక్తి పెంపు చలి కాలంలో ఎక్కువగా వైరల్ ఇన్ఫెక్షన్లు వస్తాయి. క్యారెట్ జ్యూస్‌లో ఉండే విటమిన్, యాంటీఆక్సిడెంట్లు, ఫైటోన్యూట్రియంట్లు శరీర రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తాయి. దీని వల్ల జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. చర్మానికి చలి ప్రభావం లేకుండా కాంతివంతం వింటర్‌లో చర్మం ఆరిపోయి పొడిబారడం సాధారణం. క్యారెట్ జ్యూస్‌లోని, విటమిన్-, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని లోపలినుంచి పోషించి గ్లో తీసుకొస్తాయి. కాలజన్ ఉత్పత్తిని పెంచి చర్మాన్ని మొండిగా కాకుండా మృదువుగా ఉంచుతుంది. హృదయానికి మేలు.. క్యారెట్‌లో ఉన్న పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. చలిలో అధిక బీపీ సమస్యలు పెరుగుతాయి. క్రమం తప్పకుండా క్యారెట్ జ్యూస్ తాగితే హృదయానికి మంచిదని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. డిటాక్సిఫికేషన్‌కు ఉత్తమం చలి కాలంలో శరీరంలోని టాక్సిన్లు బయటికి వెళ్లే ప్రక్రియ నెమ్మదిస్తుంది. క్యారెట్‌లోని ఫైబర్ ం యాంటీఆక్సిడెంట్లు కాలేయాన్ని శుభ్రం చేసి శరీరాన్ని డిటాక్స్ చేస్తాయి.

# ఇంట్లోనే బీపీ, షుగర్ చెక్ చేసుకుంటున్నారా? - ఈ జాగ్రత్తలు పాటించాలట!

**- బీపీ, షుగర్ రీడింగ్స్?లో తేడాలొస్తాయంటున్న నిపుణులు - చెక్? చేసుకోవడానికీ పద్ధతులుంటాయట**







బీపీ, డయాబెటిస్ శరీరంలో నిశ్శబ్ధంగా విధ్వంసం సృష్టిస్తాయి. ఒక్కసారి ఇవి నిర్ధారణ అయ్యిందంటే చాలు! జీవనశైలి, ఆహారపు అలవాట్లు మార్పులతోపాటు రోజూ వ్యాయామం చేస్తుంటారు. బీపీ, డయాబెటిస్, బరువు చూసుకునే డిజిటల్ పరికరాలు కూడా ఇంట్లోనే పెట్టుకుంటారు. వీటితో తరచూ కొలతలు చూసుకుంటారు. ఈ క్రమంలో కొన్ని సార్లు రీడింగ్?లో మార్పులు వస్తుంటాయి. దీంతో చాలామంది ఆందోళనకు గురవుతుంటారు. ఇలా చూసుకోవడం మంచిదైనా, అతి పనికిరాదంటున్నారు నిపుణులు. తరచూ కొలతలు చూసుకోవడం, ఒకట్రెండు పాయింట్లు అటూ ఇటూ అయితే ఆందోళన పడడం మంచిది కాదని చెబుతున్నారు. మరి, ఇంట్లోనే షుగర్ లెవల్స్, బీపీలను ఎలా చెక్ చేసుకోవాలనో ఇప్పుడు తెలుసుకుందాం! ఇంట్లోనే బీపీ చూసుకుంటున్నారా : బీపీ చెక్ చేసుకునే డిజిటల్ బీపీ మానిటర్ ఇప్పుడు ప్రతి ఇంట్లోనూ ఉంటోంది. అయితే, దాన్ని వాడడంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే, లెక్కల్లో తేడా రాకుండా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దుస్తులపై బీపీ కఫ్ కట్టడం వల్ల రక్తపోటు సిస్టాలిక్/డయస్టాలిక్ యూనిట్లలో తేడా వస్తుందని చెబుతున్నారు.బీపీ చూసుకునే ముందు కొన్ని నిమిషాలపాటు ప్రశాంతంగా ఉండాలని, చెకింగ్ సమయంలో మాట్లాడినా 10 యూనిట్ల వరకు తేడా వస్తుందని పేర్కొంటున్నారు. చేతిని గుండెకు సమాంతరంగా ఉంచుకోవాలని, కూర్చొనే భంగిమ సక్రమంగా లేకున్నా సరే, అంకెలు మారిపోతాయని హెచ్చరిస్తున్నారు. ఆహారం తీసుకున్న 30 నిమిషాలలోపు రక్తపోటు కొలవకూడదనిఅధ్యయనం పేర్కొంది. ఆల్కహాల్, ధూమపానం, కెఫిన్‌లకు దూరంగా ఉండాలని తెలిపింది. వ్యాయామం, డ్రైవింగ్, స్నానం చేసిన వెంటనే బీపీ చెక్ చేసుకుంటే ఎక్కువగా చూపుతుందంటున్నారు. కచ్చితమైన బీపీ రీడింగ్ తెలుసుకునేందుకు కనీసం నిమిషం తేడాతో మూడుసార్లు బీపీని కొలవాలని %ఝతీఝతీఽ ఎఝశ్రీష్త్ర ూబఎశ్రీఅంష్ట్రఐఅస్త్ర% పేర్కొంది. మూడు రీడింగ్‌ల సగటు లెక్కించాలని చెబుతోంది చెక్ చేసుకోవడానికి ముందు కనీసం 5 నిమిషాల పాటు విశ్రాంతి తీసుకోవాలంటున్నారు నిపుణులు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. నిద్ర సక్రమంగా లేకపోయినా బీపీ తేడా చూపుతుందని పేర్కొంటున్నారు. హెచ్?ఐవీకి చికిత్సలో ముందడుగు! - తాజా పరిశోధనలో కీలక విషయాలు షుగర్ చూసుకునే ముందు ఇలా : మధుమేహం రోగులు ఇంట్లో రీడింగ్ చెక్ చేసుకునే ముందు కొన్ని జాగ్రత్తలు తప్పకుండా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. చేతులు శుభ్రంగా కడుక్కోవాలంటున్నారు నిపుణులు. చేతులపై పంచదార, నూనె వంటివి ఉంటే రీడింగ్‌లో తేడా వస్తుందని చెబుతున్నారు. టెస్ట్ స్ట్రిప్స్‌కు గడువు తేదీ ఉంటుందని, చాలాసార్లు పాత లేదా తేమతో కూడిన స్ట్రిప్స్ వల్ల తప్పుడు రీడింగ్‌కు కారణమవుతుందని సూచిస్తున్నారు. స్ట్రిప్స్‌ను ఎల్లప్పుడూ పొడి, చల్లని ప్రదేశంలో ఉంచాలని, అలాగే గడువు తేదీని తనిఖీ చేస్తూ ఉండాలని పేర్కొంటున్నారు. రక్త నమూనా తీసేందుకు ప్రతిసారీ ఒకే వేలు వినియోగించడం వల్ల అక్కడ చర్మంగట్టి పడి రక్తం తీయడం కష్టమవుతుందని తెలియజేస్తున్నారు. తరచూ మారుస్తూ ఉండాలని సలహా ఇస్తున్నారు. వేలిపై సూదిని గుచ్చినప్పుడు రక్తం బయటకు రాకపోతే, వేలిని గట్టిగా నొక్కుతుంటారు. దీనివల్ల కణజాల ద్రవం రక్తంలో కలిసిపోయి రీడింగ్‌లో మార్పు కన్పిస్తుందని వివరిస్తున్నారు. అందుకే మృదువుగా గుచ్చాలని, వేలిని కిందికి వంచడం వల్ల రక్తం సులువుగా బయటకు వస్తుందని పేర్కొంటున్నారు. ఖాళీ కడుపుతో, భోజనం చేసిన 2 గంటల తర్వాత నిద్రపోయే ముందు రక్తంలో గ్లూకోజ్ తనిఖీ చేసేందుకు సరైన సమయమంటున్నారు. ఎప్పుడు పడితే అప్పుడు చెక్ చేయడం వల్ల రీడింగ్‌లో తేడా వస్తుందని తెలియజేస్తున్నారు.బీపీ, గ్లూకోమీటర్, బరువు తూచే యంత్రాల్లో బ్యాటరీని చెక్ చేస్తూ ఉండాలని సూచిస్తున్నారు. యంత్రానికి విద్యుత్తు సరఫరా తగ్గితే, అంకెల్లో కూడా తేడా కన్పిస్తుందని తెలియజేస్తున్నారు. ఇంట్లో వాడే డిజిటల్ పరికరాల్లో 3-5% వరకు లెక్కలు అటు ఇటు మారుతూ ఉంటుంది. బీపీ చెక్ చేసుకునే ముందు రకరకాల పరిస్థితుల బట్టి అంకెల్లో తేడా వస్తుంది. ముందు రోజు సక్రమంగా నిద్ర లేకపోయినా, ఎక్కడ నుంచో వచ్చి వెంటనే బీపీ చెక్ చేసినా రీడింగ్ ఎక్కువగా చూపుతుంది. అంతమాత్రనా బీపీ ఉందని కాదు. మందులను వాడేయకూడదు. డయాబెటిస్ లేని వారు చెక్ చేసుకుంటే కొన్నిసార్లు ఫాస్టింగ్‌లో 100 %ఎడ్ర/నూ% దాటి ఉంటే ఆందోళన పడుతుంటారు. ఒక్కసారి అంకెలు చూసి డయాబెటిస్ వచ్చేసిందని నిర్ధారణకు రాకూడదు. డాక్టర్లు సూచనలతో పలుసార్లు చెక్ చేసుకున్న తర్వాతే షుగర్, బీపీ ఉందా? లేదా? అని నిర్ధారణకు రావాలి. ఇప్పటికే బీపీ, షుగర్ ఉన్నవారు చెక్ చేసుకునే ముందు పలు జాగ్రత్తలు తీసుకోవాలి. బీపీ ఎల్లప్పుడూ 120/80, షుగర్ ఫాస్టింగ్‌లో 70-120 %ఎడ్ర/నూ%, భోజనం తర్వాత 2 గంటలకు 180 వరకు ఉండేలా చూసుకోవడం మంచిది-డాక్టర్ శ్రీభూషణ్‌రాజు, ప్రొఫెసర్, నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ గుర్తుపెట్టుకోండి : ఇంట్లో పెద్దవాళ్లకు బీపీ, షుగర్ ఇతర అనారోగ్య సమస్యలు ఉంటే, వారి పిల్లలు 30 ఏళ్ల వయసు నుంచే అప్రమత్తం కావాలంటున్నారు నిపుణులు. కనీసం 6 నెలలకు ఒకసారైనా పరీక్షలు చేయించుకోవడం మేలని సూచిస్తున్నారు. వారసత్వంగా సమస్యలు లేకున్నా, అధిక బరువు ఉన్నవాళ్లు, పొగ, మద్యపానం అలవాట్లున్నవారు, ఒకేచోట కూర్చొని పనిచేసేవాళ్లు, జంక్‌ఫుడ్ తీసుకునే వారు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలో డిజిటల్ పరికరాలతో పరీక్షలు చేసుకుంటున్నప్పుడు పదేపదే బీపీ 140/90 స్థాయి చూపిస్తున్నా, షుగర్ లెవెల్స్ 200 దాటుతున్నా వెంటనే అప్రమత్తం కావాలని పేర్కొంటున్నారు. తదుపరి పరీక్షల కోసం డాక్టర్లును సంప్రదించాలని చెబుతున్నారు. డిజిటల్ కొలతల్లో తేడా మామూలే కదా అని విడిచి పెడితే అవి తీవ్రమైన అనారోగ్య సమస్యకు దారితీస్తాయని హెచ్చరిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# కర్రీ పార్శిల్ తెచ్చుకుంటున్నారా? - అయితే ఈ విషయాలు తప్పక తెలుసుకోవాల్సిందే!

**- ప్లాస్టిక్ బాక్సుల్లో ఆహారం తినేవారికీ నిపుణుల హెచ్చరిక - అప్రమత్తం కాకపోతే క్యాన్సర్ ముప్పు తప్పదట**



పొగలు కక్కుతున్న టీ, కాఫీలను ప్లాస్టిక్ కవర్లలో పార్సిల్ చేస్తున్నారు. సలసల మరిగే సాంబారు, రసం ప్లాస్టిక్ పాత్రలో నిల్వ ఉంచుతున్నారు. కర్రీ పాయింట్లలో వేడివేడి కూరలు, అన్నం లాంటివి కవర్లలో కట్టేసి అమ్మేస్తున్నారు. ఆర్డర్ చేయగానే వేడి వేడిగా బిర్యానీలు, ఇతర ఆహార పదార్థాలు ప్లాస్టిక్ డబ్బాల్లో ఇంటికి డెలివరీ చేస్తున్నారు. ఇలా ఎటు చూసినా, మైక్రోప్లాస్టిక్ కోరల్లో మనల్ని బందీ చేస్తున్నారు. వద్దని ఎంత చెబుతున్నా, ప్లాస్టిక్ వినియోగం అంతకంతకూ పెరుగుతుందే గానీ తగ్గడం లేదు. ప్లాస్టిక్ పాత్రల్లో నిల్వచేసిన వేడి ఆహారం తినడం ప్రాణాంతకమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కానీ, ఈ విషయాన్ని చాలా మంది లెక్కచేయడం లేదు. రోజురోజుకూ పెరిగిపోతున్నా ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించలేక కీలక వ్యవస్థలూ చేతులెత్తేస్తున్నాయి. ప్లాస్టిక్ వినియోగం ఇలానే కొనసాగితే భవిష్యత్‌లో ప్రజారోగ్యం మరింత ప్రమాదంలో పడుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ప్లాస్టిక్? పాత్రల్లో తింటే ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం! అధ్యయనాలు, హెచ్చరికలు ప్లాస్టిక్ పాత్రల్లోని వేడి ఆహారం తినడంతో శరీరంపై దీర్ఘకాలిక ప్రతికూల ప్రభావం పడుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. వేడి ఆహారం ప్లాస్టిక్ డబ్బాల్లో, కవర్లలో వెయ్యడం వల్ల ఆ రసాయనాలు ఆహారంలో కలిసి క్యాన్సర్, ఇతర అనారోగ్య సమస్యలు ఎదువుతాయని ఐసీఎంఆర్ అధ్యయనం పేర్కొంది. ప్లాస్టిక్ పాత్రల్లోని రసాయనాలు వేడికి కరిగి ఆహారంలో కలుస్తాయని, ఈ ఆహారం తింటే నాడీ వ్యవస్థ, మూత్రపిండాలు, కాలేయం మీద ప్రతికూల ప్రభావం చూపుతుందని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (ఎన్ఐహెచ్- అమెరికా) అధ్యయనం చెబుతుంది. ప్లాస్టిక్ పాత్రల్లో తింటే? : వేడిగా ఉన్న ఆహారం ప్లాస్టిక్ కవర్లు, పాత్రల్లో ప్యాక్ చేయడం, నిల్వ ఉంచడం, ఆ ఆహారం తినడం ఆరోగ్యానికి హానికరమంటున్నారు నిపుణులు. ప్లాస్టిక్?లో అత్యంత హానికరమైన బీపీఏ (బిస్ఫినాల్-ఎ) రసాయనం ఉంటుందని చెబుతున్నారు. అంతేకాకుండా, ప్లాస్టిక్‌ను మృదువుగా మార్చడానికి థాలేట్స్ అనే రసాయనం వాడుతారని పేర్కొంటున్నారు. కొన్ని ప్లాస్టిక్ కవర్ల తయారీలో పాలీవినైల్ క్లోరైడ్ (పీవీసీ) వినియోగిస్తారని తెలియజేస్తున్నారు. ఈ హానికారక రసాయనాలు శరీరంలో కలిస్తే ఈస్ట్రోజెన్ వంటి హార్మోన్ల పనితీరు, పునరుత్పత్తి వ్యవస్థ, మెదడు ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పిల్లలు, గర్భిణీలపై ప్రభావం అధికంగా ఉంటుందని వివరిస్తున్నారు. హార్మోన్ల అసమతుల్యత వల్ల డయాబెటిస్, ఒబెసిటీ వంటి సమస్యలూ తలెత్తుతాయంటున్నారు. మగ వారిలో వీర్యకణాల ఉత్పత్తి తగ్గడం, మహిళల్లో గర్భధారణ సమస్యలు ఎదురవుతాయని చెబుతున్నారు. ప్లాస్టిక్ కణాలు శరీరంలోని రక్త ప్రసరణ వ్యవస్థ పనితీరుని దెబ్బతీస్తాయని వివరిస్తున్నారు. అంతేకాకుండా, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని పేర్కొంటున్నారు. పొట్టలోని సున్నితమైన పొరను దెబ్బతీయడంతో జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయని వెల్లడిస్తున్నారు. ఊపిరితిత్తులు, జీర్ణ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుందంటున్నారు. రోగనిరోధక వ్యవస్థ, కాలేయం పనితీరును దెబ్బతీస్తుందని తెలియజేస్తున్నారు. ప్లాస్లిక్‌లోని రసాయనాలు శరీరంలో ఎక్కువ కాలం పేరుకుపోతే కాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయని పేర్కొంటున్నారు. ప్లాస్టిక్ డబ్బాల్లో పార్సిళ్లలో వస్తున్న ఆహారాన్ని మైక్రో ఒవెన్‌లో మళ్లీ వేడిచేసి తింటున్నారు. ప్లాస్టిక్‌లోని బీఏపీ, థాలేట్స్ రసాయనాలు ఆహారంలో కరిగి క్యాన్సర్‌కు కారణమవుతాయి. పిల్లలకు వాడే పాల సీసాలు కూడా హానికారకాలు లేవని గుర్తింపు పొందినవే వాడాలి. లేదంటే వేడి పాలలో హానికారక రసాయనాలు కలిసి బ్లడ్ క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉంది. పీవీస పైపుల్లో వచ్చే నీరు తాగడం వల్ల కాలేయ సమస్యలు, క్యాన్సర్ వచ్చే ఛాన్స్ ఉంది. ఇప్పుడు మైక్రోప్లాస్టిక్ పెను ముప్పుగా మారింది. ప్రజలు అప్రమత్తంగా లేకపోతే తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయి -డాక్టర్ సింధు కిలారు, డీఎం మెడికల్ ఆంకాలజిస్ట్, విజయవాడ ప్రత్యామ్నాయ పాత్రలు మేలు : హోటళ్ల నుంచి వేడి ఆహారం తెచ్చుకోవాలంటే ఇంట్లో నుంచి స్టీలు టిఫిన్ బాక్సులు, క్యారేజీలు తీసుకెళ్లడం మంచిది. అలాగే, ఇంట్లో ఆహారం భద్రపరుచుకోవడానికి, తినడానికి స్టీలు, గాజు, ఇత్తడి, పింగాణీ, హానిచేయని పేపర్ ఆధారిత పాత్రలు వాడడం ఉత్తమం. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# బరువు తగ్గాలనుకుంటున్నారా..? అయితే ఈ ఫుడ్స్‌కి దూరం ఉండాల్సిందే..!



సాధారణంగా అధిక బరువు ఉన్నవాళ్ళు వెయిట్ లాస్ అవ్వడం కోసం కుస్తీలు పడుతుంటారు. దాని కోసం జిమ్‌లో గంటల తరబడి గడపడం లేదా డైట్‌లో క్యాలరీలు లెక్కపెట్టడం లాంటివి చేస్తుంటారు. అయితే దీని వల్ల మీరు వెయిట్ లాస్ అయిపోరు. మీ రోజువారీ ప్లేట్‌లో దాక్కున్న 'హిడెన్ క్యాలరీ బాంబులను' గుర్తించడం వల్ల అధిక బరువు తగ్గుతారు. బేసిక్‌గా చాలామంది కష్టపడి వ్యాయామం చేస్తుంటారు.. కానీ ఈ ఒక్క చిన్న తప్పు వల్ల నెలల తరబడి వ్యాయామం చేసినా ఫలితం కనిపించదు. కాబట్టి ఇప్పుడు చెప్పే ఫుడ్స్‌ని అవైడ్ చేసి రోజూ వారీగా వ్యాయామాలు చేస్తే మంచి రిజల్ట్ కనిపిస్తుంది. మరి అవైడ్ చేయాల్సిన ఫుడ్ ఏంటో ఇప్పుడు మనం చూద్దాం.. ఫ్రైడ్ చికెన్ ఇతర డీప్ ఫ్రైడ్ నాన్-వెజ్ స్నాక్స్.. ఫ్రైడ్ చికెన్ ఇతర డీప్ ఫ్రైడ్ నాన్-వెజ్ స్నాక్స్‌లో ఆయిల్ ఉంటుంది. అలాగే ఇందులో ఎక్కువగా రీ-యూజ్డ్ ఆయిల్ వాడతారు. దీనివల్ల ట్రాన్స్ ఫ్యాట్ డబుల్ అవుతుంది. దీని కారణంగా మీరు మరింత బరువు పెరుగుతారు. కాబట్టి ఈ ఫుడ్‌కి దూరంగా ఉండాలి. సోడా, కోల్డ్ డ్రింక్స్, ప్యాక్డ్ ఫ్రూట్ జ్యూస్‌లు.. సాధారణంగా ఒక 300 మి.లీ బాటిల్‌లో 140-180 ఎంప్టీ క్యాలరీస్ (అంటే పోషకాలు జీరో) ఉంటుంది. రోజూ ఒకటి తాగితే నెలకి 4,000-5,000 అదనపు క్యాలరీస్ యాడ్ అవుతాయి. దీని వల్ల దాదాపు అర కిలో నుంచి 1 కిలో కొవ్వు పెరుగుతుంది. కాబట్టి ఈ ఫుడ్‌కి కూడా దూరంగా ఉండాలి. ఐస్‌క్రీమ్.. ఐస్ క్రీమ్స్‌లో అధిక క్యాలరీస్ ఉంటాయి. దీని వల్ల ఇన్సులిన్ స్పైక్ అయి కొవ్వు నిల్వ ఇంకా ఎక్కువ అవుతుంది. కేకులు, పేస్ట్రీస్, మిఠాయిలు.. వీటిల్లో కూడా క్యాలరీస్, రిఫైండ్ షుగర్, క్రీమ్, బట్టర్ ఉంటుంది. కాబట్టి పండుగలు, పుట్టినరోజుల్లో తప్ప మిగతా రోజుల్లో వీటిని పూర్తిగా మానేయడమే బెటర్. ఫ్రెంచ్ ఫ్రైస్ పొటాటో చిప్స్.. డీప్ ఫ్రై చేసిన ఫ్రెంచ్ ఫ్రైస్ అండ్ పొటాటో చిప్స్ తీనడం వల్ల ట్రాన్స్ ఫ్యాట్, సాచురేటెడ్ ఫ్యాట్ ఎక్కువ వస్తుంది. ఒక్కసారి తింటే రెండు రోజుల వ్యాయామం వేస్ట్ అవుతుంది. నట్స్ (ఎక్కువ మొత్తంలో).. బాదం, జీడిపప్పు, పిస్తా చాలా హెల్తీ అయినా క్యాలరీ డెన్స్. వీటిని కూడా పరిమితికి మించి తింటే కొవ్వు పెరిగే ఛాన్స్ ఉంటుంది. ప్రాసెస్డ్ చీజ్ చీజ్-లోడెడ్ ఫుడ్స్ (పిజ్జా, బర్గర్, పాస్తా) ఫుడ్‌లో సాచురేటెడ్ ఫ్యాట్ ఉంటుంది. ఉదాహరణకు ఒక మీడియం పిజ్జాలో 4-5 స్లైసెస్ చీజ్ ఉంటే 500-600 క్యాలరీస్ ఒక్క చీజ్ నుంచే వస్తాయి. కాబట్టి ఈ ఆహార పదార్థాలను కూడా అవైడ్ చేయడం బెటర్. ఫైనల్‌గా నేను పైన చెప్పిన ఈ ఆహారాలను ఒక వారం నుంచి పది రోజులు కట్ చేసి చూడండి.. మీ బరువు తగ్గే గ్రాఫ్ కచ్చితంగా మారిపోతుంది. చిన్న మార్పులే.. పెద్ద ఫలితాలనిస్తాయి అనే విషయాన్ని మర్చిపోకండి.

# విడుదలకు ఆ హీరో కొత్త సినిమా.. థియేటర్లలో ఆడియన్స్ చూస్తారా?



ఈ మధ్యకాలంలో కొంతమంది హీరోల ప్రవర్తన.. వారి కెరియర్ పై పడుతోంది అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా వీరి సినిమాల సంగతి పక్కన పెడితే.. నిజజీవితంలో వీరు చేస్తున్న పనులు ప్రజలలో వ్యతిరేకతను కలిగిస్తున్నాయి. ఈ క్రమంలోనే గత ఏడాది అభిమానిని హత్య చేసిన కేసులో హీరో దర్శన్ ఇటు ప్రజలు అటు ప్రేక్షకుల నుంచి ఏ రేంజ్ లో వ్యతిరేకత ఎదుర్కొంటున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇటీవల ఆయన సినిమా విడుదలవగా ఆ సినిమాను థియేటర్లలో ఫ్లాప్ చేసి ఆయనపై ఉన్న వ్యతిరేకతను నిరూపించారు. ఈ సంవత్సరం అత్యంత పేరు తెచ్చుకున్నవాళ్లు వీళ్లే గురూ..! అయితే ఇప్పుడు అలాంటి ఒక హీరో సినిమా థియేటర్లలోకి రాబోతోంది..ఆయన చేసిన పనికి ఇప్పటికే ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరి అలాంటి ఆయన సినిమాను థియేటర్లలో ఆడియన్స్ చూస్తారా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అసలు విషయంలోకి వెళ్తే.. గత ఎనిమిది సంవత్సరాల క్రితం ఒక 10 మంది దుండగులు ఒక మలయాళ హీరోయిన్ పై లైంగిక దాడి చేసిన విషయం అప్పట్లో సంచలనం సృష్టించింది. అయితే ఈ దాడిని ఈరోజు దిలీప్ ప్లాన్ చేశారు అని అప్పట్లో కేసు కూడా ఫైల్ చేశారు. అంతేకాదు మూడు నెలల పాటు జైలు శిక్ష అనుభవించిన దిలీప్ బెయిల్ మీద బయటకు వచ్చారు. కానీ దాదాపు 8 ఏళ్ల పాటు ఈ కేసు విచారణ జరిగింది. అయితే ఇటీవల ఎర్నాకులం ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టు.. దిలీపే ఈ దుర్ఘటనను ప్లాన్ చేశాడు అనడానికి సరైన ఆధారాలు లేవు అని నిర్దోషిగా భావిస్తూ క్లీన్ చిట్ ఇచ్చింది. ఆదర్శ కుటుంబం దసరాకే ఫిక్స్..? అలాగే మరో ముగ్గురిని కూడా నిర్దోషులుగా భావించిన కోర్టు వారిని విడుదల చేసింది..ఇక మిగిలిన ఆరుగురికి 20 సంవత్సరాల కారాగార కఠిన శిక్ష విధించిన విషయం తెలిసిందే. ఇకపోతే కోర్టు దిలీప్ ని నిర్దోషిగా విడుదల చేసినప్పటికీ.. ప్రజలు మాత్రం ఈయనను నిర్దోషిగా భావించడం లేదు. దీనికి తోడు పలువురు సెలబ్రిటీలు, దిలీప్ మాజీ భార్య మంజు, అలాగే కొంతమంది హీరోలు కూడా కోర్టు తీర్పు పై అసహనం వ్యక్తం చేస్తున్నారు.. దీనికి తోడు ఇటీవల కేరళ ఆర్టీసీ బస్సులో దిలీప్ సినిమాలలో ఒక సినిమాను ప్రదర్శించగా.. మహిళలు వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. కండక్టర్ చేసేదేమీ లేక సినిమా మార్చేశారు వీళ్లు మనుషులా లేక జంతువులా? అలా ప్రజలలో హీరో దిలీప్ పై నెగిటివిటీ పెరిగిపోతున్న నేపథ్యంలో తాజాగా ఈయన నటించిన భభబ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. అసలే ఆ హీరోయిన్ కేసులో ఈయనపై పూర్తిస్థాయిలో నెగెటివిటీ పెరిగిపోయింది. ఇలాంటి సమయంలో ఈయన నటిస్తున్న సినిమా ఇప్పుడు థియేటర్లలోకి వస్తుండగా.. అసలు ఈ సినిమాను ఆడియన్స్ చూస్తారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు ఈ సినిమాలో కొంతమంది బడా హీరోలు నటిస్తుండడంతో దిలీప్ కారణంగా ఆ హీరోలపై కూడా ప్రజలలో వ్యతిరేకత ఏర్పడింది. ఏది ఏమైనా ఈ సినిమాను అసలు ప్రేక్షకులు ఆదరిస్తారా? ఈ సినిమాను సక్సెస్ చేస్తారా అని అనుమానాలను నెటిజెన్స్ వ్యక్తపరుస్తున్నారు.

> **అలా ప్రజలలో హీరో దిలీప్ పై నెగిటివిటీ పెరిగిపోతున్న నేపథ్యంలో తాజాగా ఈయన నటించిన భభబ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. అసలే ఆ హీరోయిన్ కేసులో ఈయనపై పూర్తిస్థాయిలో నెగెటివిటీ పెరిగిపోయింది.**

# రెండో పెళ్లి తర్వాత కొత్త ప్లాన్స్ వేసుకున్న సమంత..!

తాజాగా ఆమె సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇప్పుడు అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది.






గత కొద్ది సంవత్సరాలుగా సమంత ఆరోగ్య పరంగా.. పర్సనల్ లైఫ్ పరంగా సమస్యలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. మరో పక్క దర్శకుడు రాజ్‌తో ప్రేమలో ఉన్నట్టు ఎన్నో వార్తలు వచ్చాయి. ఇక వాటన్నిటికీ నిజం చేస్తూ.. సమంత ఈ నెల మొదట్లో అతన్ని పెళ్లి చేసుకుంది. ఈ క్రమంలో పెళ్లి తర్వాత.. సమంత రూత్ ప్రభు 2026 సంవత్సరాన్ని కొత్త ఆలోచనలతో.. ప్రశాంతమైన మనసుతో ఆహ్వానించడానికి సిద్ధమయ్యారు అని తెలుస్తోంది. తాజాగా ఆమె సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇప్పుడు అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ పోస్ట్‌లో ఆమె 2026కి పెట్టుకున్న లక్ష్యాలు చాలా సింపుల్‌గా.. మోటివేషనల్‌గా.. ఉండటంతో.. చాలామందికి ప్రేరణగా మారాయి. మెగా కొణిదెల ప్రొడక్షన్స్ ఏమైంది..? పెళ్లయిన తర్వాత సమంత జీవితాన్ని కొంచెం నెమ్మదిగా.. ఆలోచించి జీవించాలని అనుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఎప్పటికప్పుడు విజయాల వెంట పరుగులు తీయడం కంటే.. తనకు నిజంగా అవసరమైన విషయాలపై దృష్టి పెట్టాలని ఆమె నిర్ణయించుకున్నారు. 2026 కోసం ఆమె పెట్టుకున్న లక్ష్యాలు ఏమిటంటే.. దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉండటం.. రోజూ వ్యాయామం చేయడం.. పక్కన వారితో కృతజ్ఞతతో జీవించడం.. మంచి సంబంధాలు పెట్టుకోవడం.. సమాజానికి ఏదో ఒక రూపంలో తిరిగి ఇవ్వడం.. తన అంతర్గత భావనను నమ్మడం.. స్థిరమైన పని.. స్థిరమైన అభివృద్ధి పొందడం. ఇవే లక్ష్యాలుగా పేర్కొంది సమంత. కామెడీ సీక్వెల్స్‌కి 2025 బిగ్ షాక్! ఈ లక్ష్యాలు చూస్తే.. సమంత కేవలం నటి గానే కాకుండా.. ఒక వ్యక్తిగా కూడా ఎదగాలని కోరుకుంటూ ఉందని అర్థమవుతుంది. పేరు, డబ్బు, హడావుడి కంటే మనశ్శాంతి సమతుల్యత ముఖ్యమని ఆమె నమ్ముతున్నట్లు ఈ పోస్టులో పక్కా చెబుతోంది. ఈ పోస్ట్‌తో పాటు ఆమె ప్రశాంతంగా నవ్వుతూ ఉన్న ఒక సాదా ఫోటోను కూడా షేర్ చేశారు. ఆ ఫోటో ఆమె మాటలకు అచ్చంగా సరిపోతుందని.. అభిమానులు కామెంట్లు కూడా పెడుతున్నారు. ఇక ఈ మధ్యనే కోయంబత్తూరులోని ఇషా యోగా సెంటర్‌లో కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య చాలా సింపుల్‌గా ఆమె పెళ్లి జరిగింది. తర్వాత సోషల్ మీడియాలో కేవలం తేదీతో పెళ్లి ఫోటోలను షేర్ చేసింది. పెళ్లి తర్వాత ముంబైలో.. మొదటిసారి ఈ జంట.. ఫోటోగ్రాఫర్లకు నవ్వుతూ థాంక్స్ చెప్పిన.. ఫోటోలు వైరల్ అయ్యాయి. సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం మా ఇంటి బంగారం సినిమా షూటింగ్‌తో బిజీగా ఉంది.

# భారతదేశంలో అత్యంత ధనికురాలైన నటి?



బాలీవుడ్‌తో పాటు తెలుగు, తమిళ పరిశ్రమల్లోను జూహీ చావ్లా సుపరిచితురాలు. అక్కినేని నాగార్జున సరసన విక్కీ దాదా చిత్రంలో జూహీ నటించారు. హిందీ చిత్రసీమలో పలు బ్లాక్ బస్టర్ సినిమాల్లో నటించిన జూహీ నిర్మాతగా పలు సినిమాలను కూడా నిర్మించారు. అలాగే ఐపీఎల్ లోను జూహీ పెట్టుబడులు ఎల్లప్పుడూ చర్చనీయాంశంగా ఉన్నాయి. కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుపై షారూఖ్‌తో కలిసి జూహీ పెట్టుబడులను పెట్టారు. ఈ పెట్టుబడులు జూహీ చావ్లా, ఆమె భర్త జే మెహతాలను రిచెస్ట్ ఇండియన్ సెలబ్రిటీలుగా మార్చాయి. ఈ సంవత్సరం అత్యంత పేరు తెచ్చుకున్నవాళ్లు వీళ్లే గురూ..! హురూన్ ఇండియా సర్వే ప్రకారం.. జూహీ చావ్లా ఆస్తుల విలువ రూ.7,790 కోట్లు. భర్త ఆస్తులతో కలిపి నికర ఆస్తుల విలువ ఇది. అయితే 2024 నాటికి ఈ ఆస్తుల విలువ కేవలం రూ.4600 కోట్లు. 2025 హురూన్ లిస్ట్ ప్రకారం.. ఒక్క ఏడాదిలోనే రూ.3,190కోట్ల సంపదల్ని ఈ జంట అదనంగా జోడించారు. అయితే దీనివెనక జూహీ, ఆమె భర్త వ్యాపార నైపుణ్యం సర్వత్రా ఆసక్తిని కలిగిస్తోంది. సీనియర్ నటి జూహీ చావ్లా దేశంలోనే అత్యంత సంపన్న నటిగా ఏళ్లతరబడి తన స్థానాన్ని నిలబెట్టుకుంటున్నారు. ఆమె భర్త, పారిశ్రామికవేత్త జే మెహతా విజయవంతమైన బిజినెస్ మేన్ గా రాణిస్తున్నారు. రకరకాల వ్యాపారాల నుండి ఈ జంట భారీగా ఆర్జిస్తోంది. కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీకి షారూఖ్ తో మెహతా సహయజమాని. ఖాన్ రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ తోను జూహీ అనుబంధం కలిగి ఉన్నారు. జూహీ చావ్లా- జే మెహతా జంట రియల్ ఎస్టేట్ రంగంలోను సుప్రసిద్ధులు. జూహీ చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉన్నారు. గత 15ఏళ్లలో అసలు సినిమాలే లేవ్. కానీ తన భర్త తో కలిసి లాభసాటి వ్యాపారాల్లో జూహీ తలమునకలుగా ఉన్నారు. దానికి తగ్గట్టే తన ఆదాయం పదింతలు పెరుగుతోంది. రియల్ ఎస్టేట్, ఐపీఎల్ సహా పలు రంగాల్లో పెట్టుబడులు అత్యంత లాభసాటిగా మారడంతో ఆస్తులు

# వీళ్లు మనుషులా లేక జంతువులా?

> **ఈ ఇన్సిడెంట్ మీద ఇప్పుడు సోషల్ మీడియాలో గట్టిగానే చర్చ జరుగుతోంది. సింగర్ చిన్మయి లాంటి వాళ్ళు దీనిపై సీరియస్ గా రియాక్ట్ అయ్యారు.**

హైదరాబాద్ లులు మాల్‌లో జరిగిన 'ది రాజా సాబ్' సాంగ్ లాంచ్ ఈవెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. ఒకపక్క ప్రభాస్ సినిమా నుంచి వచ్చిన 'సహానా సహానా' మెలోడీ సాంగ్, నిర్మాత ఇచ్చిన క్రేజీ అప్డేట్స్ తో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అయ్యారు. మాల్ మొత్తం ప్రభాస్ నినాదాలతో దద్దరిల్లిపోయింది. ఆ క్రౌడ్ ని, అక్కడి వైబ్ ని చూస్తే సినిమా మీద ఉన్న హైప్ ఏ రేంజ్ లో ఉందో క్లియర్ గా అర్థమైంది. ఇక్కడి వరకు అంతా సూపర్. కానీ ఈవెంట్ అయిపోయాక చివర్లో జరిగిన ఒక సీన్ మాత్రం షాక్ కు గురి చేస్తోంది. ఈవెంట్ లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచిన హీరోయిన్ నిధి అగర్వాల్ కు ఊహించని షాక్ తగిలింది. ప్రోగ్రామ్ అయిపోయాక ఆమె బయటకు వెళ్తుంటే జనం ఒక్కసారిగా మీద పడ్డారు. అప్పటి వరకు సైలెంట్ గా ఉన్న క్రౌడ్.. ఆమెను చూడగానే కంట్రోల్ తప్పింది. ఆదర్శ కుటుంబం దసరాకే ఫిక్స్..? సెల్ఫీల కోసం, ఆమెను చూడడం కోసం ఎగబడ్డారు. ఆ తోపులాటలో ఆమె నడవలేక ఇబ్బంది పడటం వీడియోల్లో క్లియర్ గా కనిపిస్తోంది. ఇక కారు ఎక్కాక కూడా జనం వదల్లేదు. అద్దాల మీద పడిపోవడం, కారును చుట్టుముట్టడం చూస్తుంటేనే హారర్ సీన్ ని తలపించింది. ఒక పబ్లిక్ ప్లేస్ లో ఒక స్టార్ హీరోయిన్ కు సేఫ్టీ లేకుండా పోవడం అంటే మామూలు విషయం కాదు. ఈ ఇన్సిడెంట్ మీద ఇప్పుడు సోషల్ మీడియాలో గట్టిగానే చర్చ జరుగుతోంది. సింగర్ చిన్మయి లాంటి వాళ్ళు దీనిపై సీరియస్ గా రియాక్ట్ అయ్యారు. ఆ వీడియోలు చూసి "వీళ్లు మనుషులా లేక జంతువులా?" అంటూ ఘాటుగా ప్రశ్నించారు. నెటిజన్లు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆ టైమ్ లో నిధి అగర్వాల్ ఎంతగా భయపడిపోయి ఉంటారో, ఎంత మెంటల్ స్ట్రెస్ ఫీల్ అయ్యి ఉంటారో అర్థం చేసుకోవచ్చు. కెమెరా ముందు నవ్వుతూ కనిపించినా, ఇలాంటి చేదు అనుభవాలు వాళ్లను చాలా డిస్టర్బ్ చేస్తాయని నెటిజన్లు అంటున్నారు. స్పిరిట్ షూటింగ్.. రాజా సాబ్ ప్రమోషన్స్..! మరికొందరు మరో విధంగా స్పందిస్తున్నారు. ఇక్కడ ఫస్ట్ బ్లేమ్ చేయాల్సింది ఈవెంట్ ఆర్గనైజర్స్ నే. ప్రభాస్ సినిమా ఈవెంట్ జనం ఏ రేంజ్ లో వస్తారో చిన్న పిల్లాడిని అడిగినా చెప్తాడు. మరి దానికి తగ్గ సెక్యూరిటీ ఏది? మాల్ లాంటి ఓపెన్ ప్లేస్ లో ఈవెంట్ ప్లాన్ చేసినప్పుడు పక్కా ప్లానింగ్ ఉండాలి కదా. కేవలం హైప్ కోసం క్రౌడ్ ని పోగేసి, వచ్చిన గెస్ట్ లకు రక్షణ ఇవ్వలేకపోతే ఎలా? అని ప్రశ్నిస్తున్నారు. బౌన్సర్లు కూడా ఆ జనప్రవాహాన్ని ఆపలేక చాలా కష్టపడ్డారు. నిధి అగర్వాల్ చుట్టూ కనీసం ఒక సేఫ్టీ సర్కిల్ కూడా మెయింటైన్ చేయలేకపోయారు. సెలబ్రిటీలను పిలిచాక వాళ్ళను సేఫ్ గా పంపించాల్సిన బాధ్యత పూర్తిగా మేనేజ్మెంట్ దే. ఇక్కడ వాళ్లు ఘోరంగా ఫెయిల్ అయ్యారని మరికొందరు అంటున్నారు. అయితే ఫ్యాన్స్ బిహేవియర్. అభిమానం ఉండొచ్చు, కానీ అది అవతలి వాళ్లకు నరకం చూపించేలా





# స్పిరిట్ షూటింగ్.. రాజా సాబ్ ప్రమోషన్స్..!






రెబల్ స్టార్ ప్రభాస్ స్పిరిట్ సెట్స్ మీద ఉంది. సందీప్ వంగ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా ఫస్ట్ షెడ్యూల్ రీసెంట్ గా పూర్తైంది. ఐతే సందీప్ వంగ న్యూ ఇయర్ కోసం షూటింగ్ గ్యాప్ ఇద్దామని ముందు అనుకున్నారట. కానీ ప్రభాస్ లుక్ తో పాటు సినిమాలో విలన్ గా నటిస్తున్న వివేక్ ఓబెరాయ్ లుక్ కూడా రివీల్ అవుతుందని ఆ లుక్ తోనే కొన్ని ఇంపార్టెంట్ సీన్స్ షూట్ చేస్తున్నారట. అందుకే న్యూ ఇయర్ కి గ్యాప్ లేకుండా షూటింగ్ చేయాలని ఫిక్స్ అయ్యారట. వీళ్లు మనుషులా లేక జంతువులా? సంక్రాంతి కానుకగా రాజా సాబ్.. స్పిరిట్ షూటింగ్ లో పాల్గొనడానికి ప్రభాస్ అంతా రెడీనే కానీ జనవరిలో సంక్రాంతి కానుకగా రాజా సాబ్ రిలీజ్ అవుతుంది. ఆ సినిమా ప్రమోషన్స్ కి ప్రభాస్ టైం ఇవ్వాల్సి ఉంది. డిసెంబర్ లోనే ప్రభాస్ తన డేట్స్ మొత్తం రాజా సాబ్ ప్రమోషన్స్ కి ఇచ్చేశాడని టాక్. ఈ టైం లో సందీప్ వచ్చి స్పిరిట్ షూటింగ్ చేస్తానంటే కష్టమవుతుంది. స్పిరిట్ కోసం ప్రభాస్ అడ్జెస్ట్ మెంట్ చేస్తున్నాడట. ఓ పక్క స్పిరిట్ షూట్ తో పాటు రాజా సాబ్ ప్రమోషన్స్ కి టైం ఇచ్చేలా అడ్జెస్ట్మెంట్స్ చూస్తున్నారని తెలుస్తుంది. రాజా సాబ్ సినిమాను మారుతి డైరెక్ట్ చేస్తున్నారు. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్నారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్స్ గా నటిస్తున్న ఈ సినిమాకు థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. విడుదలకు ఆ హీరో కొత్త సినిమా.. థియేటర్లలో ఆడియన్స్ చూస్తారా? ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా.. ప్రభాస్ రాజా సాబ్ సినిమా విషయంలో రెబల్ ఫ్యాన్స్ సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు. ఐతే స్పిరిట్ సినిమా కోసం రెబల్ ఫ్యాన్స్ చాలా ఆసక్తి చూపిస్తున్నారు. ఎందుకంటే యానిమల్ డైరెక్టర్ ప్రభాస్ తో ఎలాంటి సినిమా చేస్తాడా అన్న ఇంట్రెస్ట్ ఉంటుంది. స్పిరిట్ లో ప్రభాస్ ఒక పవర్ ఫుల్ పోలీస్ రోల్ లో కనిపించనున్నారు. ఈ సినిమాలో త్రిప్తి డిమ్రి హీరోయిన్ గా నటిస్తుంది. సో డిసెంబర్ ఎండింగ్ లో ప్రభాస్ స్పిరిట్ షూటింగ్ తో పాటు.. రాజా సాబ్ ప్రమోషన్స్ ని కూడా ప్లాన్ చేస్తున్నారన్నమాట. సో రెండు సినిమాలకు తన రెస్పాన్సిబిలిటీస్ చూస్తున్నాడు ప్రభాస్. ఇక ప్రభాస్ లైన్ లో ఉన్న సినిమాల గురించి చూస్తే నెక్ట్స్ ఇయర్ రాజా సాబ్, ఫౌజీ రిలీజ్ ప్లాన్ ఉండగా స్పిరిట్ ని 2027 రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. ఐతే నెక్ట్స్ ఇయర్ ఎలాగైనా కల్కి 2ని సెట్స్ మీదకు తీసుకెళ్లేలా మేకర్స్ రెడీ అవుతున్నారు. ప్రభాస్ డేట్స్ ఇస్తే కల్కి 2 పూర్తి చేసి 2028 రిలీజ్ చేసేలా ప్లానింగ్ ఉందట. ఈమధ్యలోనే సలార్ 2 కూడా ప్రభాస్ చేయాల్సి ఉంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com